నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

చురక

ప్రభుత్వ ఉచిత పథకాల ఆదరువు ఖజానాకు ఖచ్చితంగ కానున్న పెను బరువు.

ప్రజలపైన అదనంగా పరోక్షపు పన్నులు పెళపెళమని అవే ఇంకా పేలనున్న గన్నులు.

-వేల్పుల నారాయణ
9440433475

సీఎం రేవంత్ రెడ్డి కార్యదర్శిగా షానవాజ్ ఖాసీం

హైదరాబాద్, డిసెంబర్ 12:తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే జంట నగరాల పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లను ప్రభుత్వం మార్చింది. తాజాగా మరో మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటరీగా ఐపీఎస్ అధికారి షానవాజ్ ఖాసింను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ప్రస్తుతం షానవాజ్ ఖాసిం హైదరాబాద్ రేంజ్ ఐజీగా ఉన్నారు.

హైదరాబాద్ బుధవారం 13-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:105 పేజీలు 6 వెల: రూ.1/-

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామాపై డైలామాలో గవర్నర్

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పేపర్ లీకులు అయినప్పుడే నిరుద్యోగుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి గవర్నర్ తమిళసై లేఖ రాశారు. అప్పుడు దానిని డీఓపీటీకి రాష్ట్రపతి అధికారులు పంపించారు. టీఎస్ పీఎస్సీ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని .. ఏం జరిగిందో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి అక్కడి నుంచి లేఖ అందింది. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించకుండా సైలెంట్‌గా ఉండిపోయింది. ఇపుడు ప్రభుత్వం మారగానే టీఎస్ఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా లేఖ ఇచ్చారు.ఇప్పటికే కోర్టులో పేపర్ లీకు కేసు ఉంది. గతంలో చర్యలు తీసుకునేలా బోర్డును పుర్తిగా రద్దు చేసేలా ముందుకి వెళ్లడమా..? లేదంటే జనార్దన్ రెడ్డి రాజీనామాను ఆమోదించడమా? అనే దానిపై గవర్నర్ సందిగ్ధంలో ఉన్నారు. రాజీనామా ఆమోదిస్తే పేపర్ లీకు సంగతి అంతేనా అనే ఆలోచనలో గవర్నర్ తమిళి సై ఉన్నారు. లీగల్ ఒపీనియన్ తీసుకోవడంతో పాటు.. ప్రస్తుత రాష్ట్ర సర్కార్ స్టాండ్ తెలుసుకునేందుకు సీఎంకు లేఖ రాసే అవకాశం ఉంది.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

-తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీకి ప్రత్యేక హోదాపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే అని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా గత ప్రధాని మన్మోహన్, సోనియాగాంధీ తీసుకున్న నిర్ణయం అని తెలిపారు. ఏపీని ఆదుకోవాలని పార్లమెంట్‌లో ఇచ్చిన హామీ అది అని చెప్పుకొచ్చారు. విభజన సమయంలో ఇచ్చిన హామీ అమలుపరచకపోవడం బాధాకరమన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ప్రధాని హోదాలో మన్మోహన్ ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చారని... ప్రస్తుత ప్రధాని దానిపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఏపీకి ప్రత్యేక హోదాను అమలు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఐపీఎస్ అధికారి అంజనీకుమార్‌పై సీఈసీ సస్పెన్షన్ ఎత్తివేత

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్): ఐపీఎస్ అధికారి అంజనీకుమార్‌పై సీఈసీ సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. అంజనీ కుమార్ విజ్ఞప్తిని సీఈసీ పరిగణనలోకి తీసుకుంది. ఉద్దేశపూర్వకంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించలేదని ఆయన తెలిపారు. ఎన్నికల ఫలితాల రోజు రేవంత్ రెడ్డి పిలిస్తేనే వెళ్లానని.. ఇలాంటి ఘటన పునరావృతం కాదని సీఈసీకి అంజనీకుమార్ హామీ ఇచ్చారు. దీంతో సస్పెన్షన్ ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి సీఈసీ సమాచారం అందజేసింది. కాగా.. తెలంగాణ ఎన్నికల ఫలితాలు వెల్లడైన సమయంలో అంజనీకుమార్ రాష్ట్ర డీజీపీగా ఉన్నారు. ఈ క్రమంలో ఫలితాలు వెల్లడవుతుండగానే రేవంత్‌రెడ్డిని అంజనీ కుమార్ కలిశారు. ఈ విషయాన్ని సీఈసీ సీరియస్‌గా తీసుకుంది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారంటూ అంజనీకుమార్‌ను ఈసీ సస్పెండ్ చేసింది. చివరకు దీనిపై వివరణ ఇచ్చుకోగా.. దాన్ని పరిగణలోకి తీసుకున్న సీఈసీ.. అంజనీకుమార్ సస్పెన్షన్ ఎత్తివేస్తూ సీఈసీ నిర్ణయం తీసుకుంది.

మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆదర్శ సంస్థల అధినేత వంగాల అభినందనలు

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆదర్శ సంస్థల అధినేత వంగాల బాలరాజు గౌడ్ మంగళవారం ఆయన నివాసం లో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ బాల్రాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎంపీగా మంచి గుర్తింపు పొందిన పొన్నం సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి మంత్రి వర్గం లో సముచిత స్థానం సంపాదించారని ఆయన పేర్కొన్నారు. బీసీలకు కోసం బీసీల సమస్యల కోసం ఒక సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు స్వీకరించి వాటి అమలుకు కృషి చేయాలని కోరారు. అలాగే గౌడకులస్తుల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆదర్శ కిరణం పక్షాన వినతిపత్రం అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహోసోపేత నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు.

నేటి కందం- నేటికీ అందం

శుష్క ప్రియమ్ములు నమ్ముచు
దుష్కర్ములు పార్లమెంటు దోరము పైనన్
ముష్కరముగ తెగబడ-నా
విష్కరణమ్మయ్యె భరత వీరుల బలమే ?

(13-12-2001 పార్లమెంటుపై ముష్కరుల దాడిని భారత వీరులు విజయవంతంగా త్రిప్పికొట్టిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

నష్టాల ఊబిలో సివిల్ సప్లై శాఖ..

గత పాలకుల తప్పిదాలంటూ ఉత్తమ్ ఫైర్

హైదరాబాద్, డిసెంబర్ 12: సివిల్ సప్లై సుమారు 11 వేల కోట్ల నష్టాలలో ఉందని, ఆ సంస్థ ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉందని ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.. ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆయన నేడు సమీక్ష నిర్వహించారు.. ధాన్యం సేకరణ, మిల్లింగ్ సామర్థ్యం, బియ్యం నాణ్యతపై అధికారులు వివరించారు. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ , గత పాలకుల తప్పిదాతాలతో ఆ శాఖ దివాళ తీసిందంటూ ఆరోపించారు..

గత ప్రభుత్వం ఈ శాఖ, ఆర్థిక శాఖకు సహాయం చేయకపోవడంతో 56 వేల కోట్లు అప్పు చేసింది. సివిల్ సప్లై కార్పొరేషన్ 90 లక్షల మెట్రిక్ టన్నులు. 18వేల కోట్ల విలువైన ప్యాడి రైస్ మిల్లర్ల వద్ద ఉంది. దీనిపై ఏం చేయాలనేది క్యాబినెట్‌లో చర్చిస్తాం. 1.17లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సివిల్ సప్లై వద్ద ఉంది. 11వేల కోట్ల నష్టాల్లో సివిల్ సప్లై కార్పొరేషన్ ఉంది. తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో లోపాలు ఉన్నాయి. ఉన్న రేషన్ కార్డులో బియ్యం తీసుకున్న వారు 89 శాతం దాటిపోలేదు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ ఉంది. సీఎం దృష్టికి ఆ విషయాన్ని తీసుకువెళ్తా. రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఆర్థిక పరిస్థితి బాగోలేదు' అని ఉత్తమ్ చెప్పారు.

'సివిల్ సప్లై శాఖ రాష్ట్రంలో ముఖ్యమైన శాఖ. రైతుల నుంచి ప్రోక్యూర్మెంట్ చేసే శాఖ. గ్యాస్ సిలిండర్ రూ. 500, ప్యాడి ప్రోక్యూర్మెంట్‌లో రూ. 500 పెంచేది వంద రోజుల్లో అమలు చేస్తాం. 5 కిలోల బియ్యం కేంద్రం ఇస్తుంది. రాష్ట్రం ఇచ్చే కిలో బియ్యం క్వాలిటీ పెరగాలి. ఇప్పటివరకు ఒక కిలోనే ప్రతీ మనిషికి బీఆర్ఎస్ ఇచ్చింది. లబ్ధిదారుల నుంచి పీడీఎస్ రైస్ డైవర్ట్ అయ్యింది. లబ్ధిదారులకు తినగలిగే రైస్ ఇవ్వాలి. 2 కోట్ల 80 లక్షల మంది లబ్ధిదారులున్నారు. ప్రోక్యూర్మెంట్‌కు సివిల్ సప్లై అన్ని చర్యలు తీసుకోవాలి' అని మంత్రి ఉత్తమ్‌కుమార్ అన్నారు.

ప్రజావాణికి అనూహ్య స్పందన

-వినతులు స్వీకరించిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి అనూహ్య స్పందన లభించింది. అర్జిదారుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ప్రజావాణి కి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని , వారి అర్జీలను తీసుకున్నారు. ప్రతి అర్జికి ఒక నంబర్ ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలాగే అర్జిదారుల రిఫరెన్స్ కొరకు వారి సెల్ ఫోన్ నంబర్ కు సంక్షిప్త సందేశనీ పంపుతున్నట్లు తెలిపారు. ప్రజావాణి నిర్వహణను జలమండలి ఓఆ దాన కిషోర్, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ నమస్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి ముషారఫ్ అలీ, ఆయుష్ డైరెక్టర్ హరిచందన, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తదుపరి ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం

తదుపరి ప్రజావాణి కార్యక్రమం వచ్చే శుక్రవారం తేదీ 15/12/23 నాడు మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో నిర్వహించబడుతుందని ప్రజా భవన్ అధికార వర్గాలు తెలిపాయి. ఉదయం 10 గంటల లోపు ప్రజా భవన్ కు చేరుకున్న వారి ఫిర్యాదులు మాత్రమే స్వీకరించబడుతాయని వారు తెలిపారు.

సివిల్ సప్లయ్ అధికారులపై మంత్రి జూపల్లి సీరియస్..

మహబూబ్‌నగర్, డిసెంబర్ 12:రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గద్వాల జిల్లా కలెక్టరేట్ లో సివిల్ శాఖ సప్లయ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సివిల్ సప్లయ్ అధికారులపై మంత్రి సీరియస్ అయ్యారు. గతంలో మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధిపై మంత్రి అరా తీశారు. అవినీతికి పాల్పడిన మిల్లర్లపై జిల్లా అధికారులు ఎందుకు పీడీ యాక్ట్ నమోదు చేయడం లేదనగా.. అధికారులు నీళ్లు నమిలినట్లు ఎలాంటి సమాధానం చెప్పలేకపోయారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ సరిత, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్లు జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

మంత్రి జూపల్లికి ఘన స్వాగతం..

గద్వాలకు విచ్చేసిన ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘన స్వాగతం లభించింది. జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ అసెంబ్లీ ఇంచార్జీ సరిత అనంతపురం చేజి వద్ద గజమాలతో తన అనుచర సైన్యంతో ఘనమైన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజిపేట శంకర్, మధుసూదన్ బాబు, బండ్ల రాజశేఖర్ రెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణ, ఈశ్వర్, పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వచ్చే ఏడాది మార్చిలోపు ఢిల్లీలో భవన నిర్మాణం

-తెలంగాణ భవన్ నిర్మాణంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రివ్యూ

న్యూ ఢిల్లీ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం రివ్యూ నిర్వహించారు. 19 ఎకరాల ఉమ్మడి ఏపీ భూమిలో తెలంగాణ భవన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. వాటితోపాటు గోదావరి బ్లాక్, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్పిటల్, పటౌడీ గ్రౌండ్‌ను పరిశీలించారు. దీనికి సంబంధించిన వివరాలను గురువారం ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి కి వివరిస్తానని వెల్లడించారు. ఇప్పటికే ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం ఆలస్యమైందని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి లోపు భవన నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఉమ్మడి భవన్ ఆస్తుల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య వివాదం లేదన్నారు. డిజైన్లు ఖరారు చేసి, టెండర్లు పిలిచి ఏప్రిల్ నాటికి తెలంగాణ భవన్ నిర్మాణ పనులు చేపట్టాలని భావిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్ల బదిలీ

- హైదరాబాద్ నూతన సీపీగా కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐపీఎస్ బదిలీలకు మొదటి సారి శ్రీకారం చుట్టారు. కీలకమైన బాధ్యతల్లో ఉన్న ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో కమిషనర్లను బదిలీ చేస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నూతన సీపీగా కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాచకొండ సీపీగా సుధీర్ బాబు సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి నియమితులయ్యారు. అలాగే హైదరాబాద్ పాత సీపీ సందీప్ శాండిల్యాను తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ సీపీ చౌహాన్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీవారి సేవలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి

తిరుపతి, డిసెంబర్ 12:తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర నూతన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దర్శించుకున్నారు.. స్వామివారి నైవేద్య విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు.. తిరుమలకు వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు..అనంతరం స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం హుండీలో కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించారు, ఈ సందర్భంగా ఆలయ రంగనాయకుల మండపంలో భట్టి విక్రమార్క కుటుంబానికి పండితులు వేద ఆశీర్వచనం చేశారు. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి శేషవస్త్రం తో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను, 2024 టీటీడీ డైరీ, క్యాలండర్ ను అందజేశారు..

అనంతరం ఆలయం వెలుపల భట్టి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా రెండు తెలుగు రాష్ట్రాలపై ఉండాలని కోరానని తెలిపారు. , రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన అద్భుతమైన తీర్పును ఇచ్చారని ,తాను నిర్వర్తించే ఆర్థిక శాఖలో ఆర్థిక వనరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని, పార్టీ పరంగా ఆరు గ్యారింటిలను నేరవేస్తామని అన్నారు.

అస్పత్రి బెడ్‌పై నుంచి అభిమానులకు కేసీఆర్ కీలక సందేశం..

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తుంటి గాయంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. తనను చూసేందుకు యశోద ఆసుపత్రికి దయచేసి రావొద్దని కోరారు. తనతో పాటు వందలాది మంది పేషెంట్లకు ఇబ్బంది కలగకూడదన్నారు. ఇన్ఫెక్షన్ సోకుతుందని వైద్యులు తనను బయటకు పంపడం లేదన్నారు. తాను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని.. త్వరలోనే సాధారణ స్థితికి చేరుకొని మీ ముందుకు వస్తానన్నారు. ఈ మేరకు ఆసుపత్రి బెడ్ నుంచి వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

కేసీఆర్ సందేశం..

'ఈ రోజు వివిధ ప్రాంతాల నుంచి, రాష్ట్రం నుంచి వందలాది, వేలాదిగా తరలివచ్చిన అభిమానులందరికీ నా హృదయపూర్వక వందనాలు. అనుకోకుండా జరిగిన యాక్సిడెంట్‌తో యశోద హాస్పిటల్‌లో చేరాను. ఈ సందర్భంలో వైద్య బృందం నన్ను సీరియస్‌గా హెచ్చరించింది. అదేంటంటే ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దాంతో సమస్య ఇంకా పెరిగి చాలా అవస్థలు వస్తాయి. దాంతో నెలల తరబడి బయటకు పోలేరని చెబుతున్నారు. దాన్ని గమనించి, దయచేసి మీ అభిమానానికి వెయ్యి చేతులెత్తి దండం పెడుతున్నాను. మీరందరూ బాధపడకుండా మీ స్వస్థలాలకు మంచిగా, క్షేమంగా వెనుదిరిగి వెళ్లాలి.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.. ఇంకో పది రోజుల వరకు ఎవరూ కూడా తరలిరావొద్దని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. హాస్పిటల్‌లో మనం కాకుండా వందలాది మంది కూడా ఇక్కడ ఉన్నారు. వాళ్ల క్షేమం కూడా మనకు ముఖ్యం. కాబట్టి మీరు అన్యదగా భావించకుండా, క్రమశిక్షణతో మీ ఇళ్లకు చేరండి. మంచిగ అయిన తర్వాత నేను ప్రజల మధ్యన ఉండేవాన్నే కాబట్టి, మనం కలుసుకుందాం. దానికి ఇబ్బంది లేదు. దయచేసి నా కోరికను మన్నించి, నా మాటను గౌరవించి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నా విజ్ఞప్తిని మీరు తప్పకుండా మన్నిస్తారని భావిస్తున్నాను' కేసీఆర్ పేర్కొన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: రాజస్థాన్ ముఖ్యమంత్రి పేరును బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భజన్ లాల్ శర్మ పేరును ఫైనల్ చేసింది. బీజేపీ శాసనసభ పక్ష సమావేశంలో భజన్‌లాల్ శర్మను సీఎంగా ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం ఎదురుచూసిన వసుంధర రాజేను బీజేపీ అధిష్టానం పక్కన పెట్టింది. భజన్ లాల్ శర్మ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. తొలిసారిగా ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కొత్తవారికే సీఎంగా అవకాశం ఇచ్చింది బీజేపీ అధిష్టానం.

ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో సంగనేర్ నియోజకవర్గం నుంచి శర్మ గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి పుష్పేంద్ర భరద్వాజ్‌పై 48,081 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే సీఎం రేసులో వసుంధర రాజే, గజేంద్ర షెకావత్, మహంత్ బాలాకాంత్, దియా కుమారి, అనిత భదేల్, మంజు బఘ్‌మర్, అర్జున్ రామ్ మేఘ్వాల్ కూడా ఉన్నారు. కానీ చివరికి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన భజన్ లాల్ శర్మకు సీఎం పదవి వరించింది.

కొత్త శీర్షిక ప్రారంభం

నాకు నచ్చిన కథ

నేటి నిజం దిన పత్రిక సాహితీ కెరటాలులో త్వరలో కొత్త శీర్షిక ప్రారంభిస్తున్నాం.

"నాకు నచ్చిన కథ" శీర్షికలో మంచి కథలనుపాఠకులకు అందించాలనేది లక్ష్యం.

ఈ శీర్షికలో ప్రచురించడానికి ఎవరైనా కథలను సూచించవచ్చు.

అవి పుస్తకాల్లో వచ్చినవైనా పత్రికల్లో వచ్చినవైనా మీకు గుర్తుండి పోయిన కథలు ఈ శీర్షికకు పంపవచ్చు.

ఆ కథ ఎందుకు నచ్చిందో ఆ కథ విశిష్టత ఏమిటో ఒక పేజీ విశ్లేషణ ఆ కథతో పాటు పంపండి

మీకు నచ్చిన కథను డిటిపి చేసి ఒపెన్ ఫైలు, పిడిఎఫ్ పంపి సహకరించడం మీ వంతు. ఎంపిక చేసి ప్రచురించడం మా వంతు.

సుప్రసిద్ధ సీనియర్ రచయిత **బి.ఎస్.రాములు** గారు ఈ శీర్షికను నిర్వహిస్తారని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

- సంపాదకులు

'నేటినిజం' దినపత్రిక, మాతృశ్రీ నిలయం
ఎస్.ఆర్.టి. 169, జవహర్‌నగర్, హైదరాబాద్-500 020
email: netinizam2020@gmail.com

తరాల అంతరాలు - ఆలోచనల్లో వ్యత్యాసాలు

కాలచక్ర గమనంలో మార్పు అనివార్యం. నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ నానో యుగం వరకు మానవ నాగరికతలో అనంత మార్పులు చోటు చేసుకున్నాయి. నాడు ఉత్తరాలతో సమాచారం పంపించాం. నేడు క్షణంలో ఈ-మెయిల్ ఉత్తరాలు ఖండాంతరాలు దాటుతున్నాయి. నాడు కాలినడకన ప్రయాణాలు చేస్తూ మనిషులు కలవడం చూశాం. నేడు వీడియో కాల్‌తో విశ్వాన్ని చుట్టేస్తున్నాం. టెలిగ్రామ్, టెలిఫోన్‌లు నిన్నటి నాగరికతలు. నేడు అరచేతిలో స్మార్ట్‌ఫోన్‌తో ప్రపంచాన్ని కుగ్రామం చేశాం. నేటి వయోవృద్ధులకు తెలియని ఎన్నో నవ్య శాస్త్రసాంకేతిక ఉపకరణాలు నవ యువతరం జీవనశైలిలో భాగమైనాయి. తాతలు పాత చింతకాయ పచ్చడి అయినారు. సాంకేతిక విప్లవ తుఫానులో యువత కొట్టుకుపోతున్నారు. తండ్రి ఆలోచనలకు కొడుకు/కూతురు అభిప్రాయాలకు అంతరాలు పెరిగాయి. కొడుకు తండ్రిని 'నీకేమీ తెలియదు' అనే సంస్కృతి వెలసింది. తరానికి తరానికి మధ్య ఆలోచనలు, జీవనశైలి, నాగరికతల్లో సువిశాల వ్యత్యాసాలు మె?గ్గలు తొడిగాయి. నేటి తరాల అంతరాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం. ఆధునిక భావనల నేపథ్యంలో వయస్సును బట్టి తరాలను ఐదు వర్గాలుగా విభజించడం జరిగింది.

1.బేబీ బూమర్స్:

1946-1964ల మధ్య జన్మించిన 57-75 వయస్సు కలిగిన జనాభాను బేబీ బూమర్స్‌గా వర్గీకరించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వీరి జనాభా అధికంగా ఉన్నది. బేబీ బూమర్స్ సాంప్రదాయ ఆలోచనలు చేస్తారు. టివీ, రేడియో, మాగజీన్లు, దినపత్రికలు లాంటి మాధ్యమాలను ఇష్టపడతారు. నేటి ఫేస్‌బుక్, వాట్స్‌యాప్, ట్విట్టర్ లాంటి సామాజిక మాధ్యమాలను కూడా వినియోగించే వృద్ధులు అధికంగానే ఉన్నారు. కుటుంబ సమైక్య భావనలకు పెద్ద పీట వేస్తున్నారు. సమకాలీన మిత్రులు, బంధాలు బంధుత్వాలకు విలువను ఇస్తారు. వీరి అనుభవాలు, ఆలోచనలకు నేటి యువత పని తీరుకు చాలా వ్యత్యాసం కనబడుతుంది. వీరిని యువత చిన్నచూపు చూసే నవ సంస్కృతిని కూడా చూస్తున్నాం. 1925-45ల మధ్య జన్మించి 76-96 వయస్సుగల వయోవృద్ధులను 'సైలెంట్ జనరేషన్'గా, 1910-24ల మధ్య జన్మించి 97-111 వయస్సు కలిగిన పండుటాకుల తరాన్ని 'గ్రేటెస్ట్ జనరేషన్'గా వ్యవహరిస్తారు.

2. జనరేషన్ ఎక్స్ (చీ):

ఈ తరం ప్రజలు 1965-1980 మధ్య జన్మించి నేడు 41-56 ఏండ్ల వయస్సును కలిగి ఉన్నారు. వీరినే 'యంటివీ' లేదా 'లచ్చీ' తరం అని కూడా వ్యవహరిస్తారు. ఈ వర్గపు జనులు పేపర్, మాగజీన్లు, టివీ, రేడియోలను వినియోగిస్తూనే నేటి సామాజిక మాధ్యమాల్లో కూడా కనీసం వారానికి 7 గంటలు గడుపుతున్నారు. వీరికి పరిశోధించే తత్వం, ఆర్థిక క్రమశిక్షణ, మానవ సంబంధాల పట్ల అవగాహన అధికంగా ఉంటుంది. రెండు తరాల మధ్య నలిగిపోయే స్థితిలో ఉన్న ఈ తరం తమ పిల్లలకు ఆధునిక చదువుల సౌకర్యం కల్పిస్తూనే, తమ తల్లితండ్రులను గౌరవిస్తున్నారు. సంపాదనలో కొంత భాగాన్ని పొదుపు చేస్తూ, చేసిన అప్పులను తీర్చడానికి కృషి చేస్తారు. వీరు బ్రాండెడ్ వస్తువులను, నాణ్యతలను శోధిస్తారు.

3. జనరేషన్ వై (జ):

ఈ తరానికి చెందిన పౌరులు 1981-1996 మధ్య జన్మించి 25-40 ఏండ్ల వయసును కలిగి ఉంటారు. ఈ తరాన్ని 'మిలినియల్స్' అని కూడా అంటాం. వీరు సాటలైట్ టివీ, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ లాంటి సౌకర్యాలను వాడతారు. సామాజిక మాధ్యమాల్లో అధిక సమయం వెచ్చిస్తారు. స్మార్ట్‌ఫోన్‌లు వీరి శరీరంలో ఒక అంగమై పోతాయి. బ్రాండ్ విలువలకు తిలోదకాలిస్తూ, ఆకర్షణలను లొంగి పోయి తొందర పడతారు. వెంటనే ఫలితాన్ని ఆశించే విచిత్ర ఆలోచనలు కలిగి ఉంటారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ విప్లవ ఫలాలను అందుకుంటారు. పెళ్లిళ్లను ఆలస్యంగా చేసుకోవడం, స్వంత గృహం, సంసారం కోసం ఆరాట పడతారు. సంపాదనను వినోదాల కోసం వెచ్చిస్తూ, పొదుపుకు దూరంగా 'ఇన్‌స్టంట్' సంస్కృతికి బానిసలుగా నిలుస్తున్నారు.

4. జనరేషన్ జడ్ (జి):

1997-2012 మధ్య జన్మించి 9-24 ఏండ్ల వయసును కలిగి ఉంటారు. ఈ తరం వారిని 'ఐ-జనరేషన్', 'హోమ్‌లాండ్ జనరేషన్' అని కూడా పిలుస్తాం. ఈ వర్గపు పిల్లలు/యువత సగటున 10.3 ఏండ్లలోనే సెన్‌ఫోన్ కలిగి ఉంటారు. చిరుప్రాయం నుంచే ఫోన్ లేదా టాబ్‌లకు అలవాటు పడతారు. రోజుకు కనీసం 3 గంటలు ఇంటర్నెట్‌లో గడుపుతారు. ఇంట్లో ఇంటర్నెట్ లేదా మొబైల్ డాటా కలిగి ఉండాలని కోరుకుంటారు. డెబిట్ కార్డులతో కొనుగోలు, ఈ-మార్కెట్‌లను ఇష్టపడతారు. తల్లితండ్రులు ఆర్థిక స్తోమతను అర్థం చేసుకోకుండా అందని ఆడంబరాల కోసం పట్టుబడతారు. ఈ తరం వారికి బ్యాంకు ఖాతాలు చిన్న వయస్సులనే ఉండాలని ఆరాటపడతారు.

5. జనరేషన్ ఆల్ఫా:

2012 నుంచి నేటి వరకు జన్మించిన 0-9 ఏండ్ల వయసున్న పిల్లల్ని ఆల్ఫా జనరేషన్‌గా పిసుస్తాం. సాంకేతిక విప్లవం వెలసిన ఇళ్లలో జన్మించిన పిల్లలు అన్ని రకాల నూతన ఎలక్ట్రానిక్స్‌కు ఉపకరణాలను వాడతారు. కరోనా పుణ్యాన వెలసిన ఆన్‌లైన్ తరగతులను ఇష్టపడుతూ, ఆఫ్‌లైన్ తరగతులకు ఆసక్తి చూపరు. వీడియో గేమ్స్‌కు బానిసల వలె వ్యవహరిస్తూ, ట్యాబ్ లేదా స్మార్ట్‌ఫోన్ ఇస్తేనే ముద్ద దిగే దుస్థితిలో ఉంటారు. హైటెక్ జీవితాన్ని ఆస్వాదిస్తూ, డిజిటల్ జీవితాలు గడుపుతారు. ఆన్‌లైన్ నగదు బదిలీలు, ఈ-నగదు యాప్ సదుపాయాలను వాడతారు. జేబులో నగదు లేకుండా కార్డులను కలిగి ఉంటారు.

నవ్య టెక్నాలజీ విషయంలో యువతరం నుంచి వయోజనులు/వయోవృద్ధులు పలు అంశాలను నేర్చుకుంటారు. బేబీ బూమర్స్ తరం టెక్నాలజీని త్వరగా ఆకలింపు చేసుకొని వినియోగించే ప్రయత్నాలు చేస్తుంటారు. జనరేషన్ల మధ్య వస్త్రాల వేషధారణ, ఆహారపు అలవాట్లు, జీవనశైలి లాంటి అంశాల్లో వ్యత్యాసాలు కనిపిస్తాయి. మానవ విలువలు కూడా మారడం చూస్తున్నాం. ఇంటి వంటకు బదులు బర్గర్, ఫిజ్జాలకు అలవాటు పడతారు. తరాల అంతరాలు, జీవనశైలిలో మార్పులను ఆహ్వానిస్తూనే, మానవీయ విలువలకు పట్టం కట్టడానికి అన్ని తరాలు సమ్మతించాలి. ఆధునికత పేరుతో అనాగరిక అలవాట్ల దరికి చేరరాదు. ఏ తరం పౌరులకైన 'మంచితనం' ఓ విజయ మంత్రమని, అన్ని కాలాల్లో అందరికీ సమానమని గమనిద్దాం. తరాల మధ్య అంతరాలను గౌరవిస్తూ, కుటుంబ సుఖజీవనానికి పునాదులు వేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

వినియోగదారులకు ఉల్లిపాయల లభ్యతను నిర్ధారించడానికి కేంద్రం 8 డిసెంబర్ నుండి 31 మార్చి, 2024 వరకు ఉల్లి నిషేధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:ఉల్లి ఎగుమతిపై నిషేధం విధించారు. దేశీయ వినియోగదారులకు సరసమైన ధరలకు ఉల్లిపాయల లభ్యతను నిర్ధారించడానికి డిసెంబర్ 8, 2023 నుండి 31 మార్చి, 2024 వరకు. ఖరీఫ్ రాక ఆలస్యం, ఉల్లి ఎగుమతి పరిమాణం మరియు టర్కీ, ఈజిప్ట్ మరియు ఇరాన్ వంటి ప్రధాన సరఫరాదారులు విధించిన వాణిజ్యం మరియు వాణిజ్యేతర పరిమితులు వంటి ప్రపంచ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి కింద రైతుల నుంచి ఉల్లిని నిరంతరం సేకరిస్తోంది.

ప్రస్తుత సంవత్సరంలో, బఫర్ కోసం 7 లక్షల టన్నుల ఉల్లిని సేకరించాలని ప్రభుత్వం NCCF మరియు NAFEDలను ఆదేశించింది. ఇప్పటి వరకు దాదాపు 5.10 లక్షల టన్నులు కొనుగోలు చేయగా, మిగిలిన వాటి కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం సేకరించిన ఉల్లిపాయలు బహిరంగ మార్కెట్ విక్రయాలు మరియు వినియోగదారులకు నేరుగా రిటైల్ అమ్మకాల ద్వారా అధిక ధరల మార్కెట్‌లలో నిరంతరం పారవేయబడతాయి. బఫర్ నుండి పారవేయబడిన 2.73 లక్షల టన్నుల ఉల్లిపాయలలో, దాదాపు 20,700 ఎంటి 213 నగరాల్లోని రిటైల్ వినియోగదారులకు 2,139 రిటైల్ పాయింట్ల ద్వారా విక్రయించబడింది. ఈ బహుముఖ జోక్యాల కారణంగా, ఉల్లిపాయల యొక్క అఖిల భారత సగటు రిటైల్ ధర నవంబర్ 17న కిలోకు రూ.59.9 నుండి డిసెంబర్ 8న కిలోకు రూ.56.8కి తగ్గించబడింది.

అక్టోబరు 29న, ఉల్లి ఎగుమతులు మరియు ఏకకాలంలో ఉల్లి బఫర్ స్టాక్‌ను పారవేసేందుకు ప్రభుత్వం టన్నుకు USD 800 కనీస ఎగుమతి ధర (MEP) విధించిన విషయం గుర్తుంచుకోవాలి. ఉల్లి ఎగుమతుల పరిమాణాన్ని తగ్గించడంలో MEP ప్రభావవంతంగా ఉన్నప్పటికీ, ప్రపంచ పరిస్థితులు మరియు ఖరీఫ్ పంట ఆలస్యంగా రావడం వల్ల గణనీయమైన పరిమాణంలో ఎగుమతులు కొనసాగాయి.

ఉల్లి పంట లభ్యత, ధరలపై ప్రభుత్వం నిశితంగా నిఘా ఉంచి వినియోగదారులు మరియు రైతుల ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ధరల స్థిరీకరణ కింద రైతుల నుండి ఉల్లిపాయల సేకరణ రైతులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడానికి కొనసాగుతుంది మరియు వినియోగదారులకు సరసమైన ధరలకు ఉల్లిపాయలను అందుబాటులో ఉంచడానికి అధిక ధరల మార్కెట్‌లలో హోల్‌సేల్ మరియు రిటైల్ జోక్యాలు కొనసాగుతాయి.

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా గ్రేస్ 27 సంవత్సరాల డివైన్ హార్ట్ ఫౌండేషన్ (భారతదేశం) వేడుకలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:భారత రాష్ట్రపతి, శ్రీమతి ద్రౌపది ముర్ము ఈరోజు (డిసెంబర్ 11, 2023) లక్నోలో డివైన్ హార్ట్ ఫౌండేషన్ (ఇండియా) యొక్క 27 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. డివైన్ హార్ట్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య సంరక్షణ, ముఖ్యంగా గుండె సంరక్షణ అనే ముఖ్యమైన అంశంతో కనెక్ట్ అయ్యే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. 'సర్ సేవా నారాయణ్ సేవ' స్ఫూర్తి బలంగా ఉన్న ఆసుపత్రుల్లోనే అత్యుత్తమ మానవత్వం కనిపిస్తోందని ఆమె పేర్కొన్నారు. డివైన్ హార్ట్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ స్థాపన లక్ష్యం ఈ భావనపైనే ఆధారపడి ఉందని ఆమె పేర్కొన్నారు. మానవాళికి సేవ చేసే స్ఫూర్తిని ఆమె అభినందించారు.

'నివారణ కంటే నివారణ ఉత్తమం' అన్న మాట పూర్తిగా సరైనదని రాష్ట్రపతి అన్నారు. గుండె సంరక్షణకు సంబంధించిన వైద్యులందరినీ ఆరోగ్యవంతమైన గుండె కోసం జీవన విధానం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఆసుపత్రిలో కొన్ని వందల మందికి వైద్యం చేయవచ్చని చెప్పింది. కానీ, అవగాహన ద్వారా వారు వందల మరియు వేల మందికి ప్రయోజనం చేకూరుస్తారు. వైద్యులు గుండె నివారణపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని, పౌరులకు తక్కువ ఖర్చుతో మంచి వైద్య సదుపాయాలను కూడా అందిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ గారిని కలిసిన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పోలీస్ కమిషనర్ గారిని కోరారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో వెళ్లి సిపిని అంబర్ కిషోర్ ఝా ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన సిపితో మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శిలాఫలకాన్ని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అనుచరుల ధ్వంసం చేయడం పట్ల చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గత ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం పరిపాలన సౌలభ్యం దృష్ట్యా నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులకు అధికారి కంగా క్యాంపు కార్యాలయాలను నిర్మించారని వివరించారు. ఆ క్రమం లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించారని తెలిపారు. నాడు మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గారి చేతుల మీదుగా ప్రారంభం సం దర్భంగా వేసిన శిలాఫలకాన్ని మొన్న జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్రెడ్డి గారి అనుచరులు దౌర్జన్యంగా ధ్వంసం చేయడం చట్టరీత్యా రాజ్యాంగ విరుద్ధమని వివరించారు. కావున తెలంగాణ ప్రభుత్వనీ, పోలీసు శాఖ వారు ప్రభుత్వ ఆస్తులను దౌర్జన్యంగా ధ్వంసం చేసే వారిపై చర్యలు తీసు కోగలరు. అంతే కాకుండా సంఘట నకు పాల్పడిన వారిని ప్రోత్సహించిన వారిపై రాజ్యాంగబద్ధంగా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మేయర్ గుండు సుధారాణి,కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, టీజీఏ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ కోఆర్డినేటర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ మారే ప్రసక్తే లేదు..బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : గెలిచినప్పుడు పొంగిపోవటం.. ఓడినప్పుడు కుంగిపోవటం రాజకీయ నాయకుల లక్షణం కాదు అని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలకు ప్రజల వైపు ఉండాలనే సూత్రీకరణకు అనుగుణంగా తాము ఉంటామని, ఈ క్రమంలో గెలిచిన ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీగా తాము నిర్మాణాత్మక సూచనలు తప్పకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు. గెలిచినా ఓడినా ప్రజల యోగక్షేమాలే పరమాధిగా పనిచేస్తామని ఆయన వెల్లడించారు. తొందర పడి ఎవరూ వ్యాఖ్యలు చేయడం సరియైంది కాదన్నారు. ఓటమిని హుందాగా స్వీకరిద్దామన్నారు. కొత్త ప్రభుత్వానికి కనీసం నాలుగైదు నెలల సమయం ఇచ్చి వేచి చూశాక.. హామీలు అమలు చేయకపోతే ప్రజల అభి ప్రాయానికి అనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వ్యాఖ్యలను ఆయన తిప్పి కొట్టారు. ప్రజా సేవకు పార్టీ మారాల్సిన అవసరం లేదన్నారు.

సైనిక్ పాఠశాలల పనితీరును మెరుగుపరిచేందుకు చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:సైనిక్ స్కూల్స్ యొక్క ప్రాథమిక లక్ష్యం నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ప్రవేశానికి క్యాడెట్‌లను విద్యాపరంగా, శారీరకంగా మరియు మానసికంగా సిద్ధం చేయడం. 33 సైనిక్ పాఠశాలల క్యాడెట్‌ల అకడమిక్ ఎక్సలెన్స్‌ని నిర్ధారించడానికి వివిధ దశలు అమలులో ఉన్నాయి. వీటిలో ఇంటరాక్టివ్ శిక్షణ నిర్వహించడం ఉ క్యాడెట్‌ల పురోగతిని నిశితంగా పర్యవేక్షించడం, నెమ్మదిగా నేర్చుకునేవారికి నివారణ తరగతులు, సరికొత్త బోధనా పద్ధతుల పరిచయం, సర్వీస్ కోర్సులో మరియు ఉపాధ్యాయులకు శిక్షణ, క్యాడెట్‌ల కోసం అతిథి ఉపన్యాసాలు ఉ ప్రేరణాత్మక పర్యటనలు మొదలైనవి.

ప్రారంభంలో 1961లో, సైనిక్ స్కూల్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం 05 సైనిక్ పాఠశాలలను ప్రారంభించింది. అయినప్పటికీ, పెరుగుతున్న ప్రజల ఆకాంక్షలను తీర్చడానికి మరియు జాతీయ సమైక్యత మరియు ఐక్యత యొక్క భావాన్ని పెంపొందించడానికి విభిన్న సామాజిక-ఆర్థిక నేపథ్యాల నుండి యువతను ఆకర్షించడానికి, దేశవ్యాప్తంగా 28 సైనిక్ పాఠశాలలు ప్రారంభించబడ్డాయి, ఇది మొత్తం 33 సైనిక్ పాఠశాలలుగా మారింది. .

ఇటీవల, 2021లో, ప్రభుత్వం/ప్రైవేట్ పాఠశాలలు/NGOలు/ట్రస్ట్‌లు మొదలైన వాటితో భాగస్వామ్య విధానంలో కొత్త సైనిక్ పాఠశాలలను స్థాపించే పథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నీతి, విలువ వ్యవస్థ మరియు జాతీయ అహంకారం. భాగస్వామ్య విధానంలో ఇప్పటివరకు మొత్తం 42 పాఠశాలలు ఆమోదించబడ్డాయి, వీటిలో 19 పాఠశాలల్లో సెషన్‌లు ప్రారంభమయ్యాయి.

లింగ సమానత్వాన్ని సాధించడానికి మరియు సాయుధ దళాలలో మహిళల ప్రవేశానికి మార్గం సుగమం చేయడానికి, మొత్తం 33 సైనిక్ పాఠశాలల్లో బాలిక క్యాడెట్‌లు కూడా చేర్చబడ్డారు. 2021-22.

క్యాడెట్‌లకు నాణ్యమైన విద్య మరియు శిక్షణను అందించడంలో మరియు వారిని మంచి పౌరులుగా మరియు అన్ని రంగాలలో రాణించేలా తయారు చేయడంలో సైనిక్ పాఠశాలలు సంవత్సరాలుగా ఒక నమూనాగా అభివృద్ధి చెందాయి.

జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజ్ "విన్‌బాక్స్-2023" కోసం భారత సాయుధ దళాల బృందం



న్యూఢిల్లీ, డిసెంబర్ 12:జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజ్ ఎఎఔంచీ-2023 యొక్క నాల్గవ ఎడిషన్‌లో పాల్గొనేందుకు 45 మంది సిబ్బందితో కూడిన భారత సాయుధ దళాల బృందం వియత్నాంలోని హనోయికి చేరుకుంది. వియత్నాంలోని హనోయిలో విన్‌బాక్స్-2023 డిసెంబర్ 11 నుండి 21 వరకు ఈ వ్యాయామం నిర్వహించబడుతుంది. భారత బృందంలో బెంగాల్ ఇంజనీర్ గ్రూప్‌కు చెందిన ఇంజనీర్ రెజిమెంట్‌కు చెందిన 39 మంది సిబ్బంది మరియు ఆర్మీ మెడికల్ కార్ప్స్‌లోని ఆరుగురు సిబ్బంది ఉన్నారు. వియత్నాం పీపుల్స్ ఆర్మీ దళం కూడా 45 మంది సిబ్బంది ప్రాతినిధ్యం వహిస్తుం ది.వ్యాయామం ఎఎఔంచీ 2018లో స్థాపించబడింది మరియు మొదటి ఎడిషన్ మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ లో నిర్వహించబడింది. ఇది భారత దేశం మరియు వియత్నాం లో ప్రత్యా మ్నాయంగా నిర్వహించబడే వార్షిక శిక్షణ కార్యక్రమం. చివరి ఎడిషన్ ఆగస్టు 2022లో చండీమం దిర్ మిలిటరీ స్టేషన్‌లో నిర్వహిం చబడి ంది.శాంతి పరిరక్షణా కార్యకలా పా లపై ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోని ఎఎఎ అధ్యాయం కింద సహకార భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, పరస్పర చర్యను ప్రోత్సహించడం మరియు ఇరుపక్షాల మధ్య ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడం ఈ వ్యా యామం యొక్క లక్ష్యం. ఇంజనీర్ కం పెనీ మరియు వైద్య బృందం యొక్క విస్తరణ మరియు ఉపాధిపై దృష్టి సారించి కమాండ్ పోస్ట్ ఎక్సర్‌సైజ్ కమ్ ఫీల్డ్ ట్రైనింగ్ ఎక్సర్‌సైజ్‌గా ఈ వ్యాయామం నిర్వహించబడుతుంది. ఉమ్మడి వ్యాయామం ఆలోచనల మార్పిడిని ప్రోత్సహిస్తుంది మరియు రెండు ఆగంతుకులు సంయుక్తంగా వ్యూహాలు, సాంకేతికత మరియు విధానాలను రిహార్సల్ చేస్తారు. కార్యా చరణ ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు, హెలిప్యాడ్‌లు, మందుగుండు సామగ్రి షెల్టర్ మరియు అబ్జర్వేషన్ పోస్ట్‌లను నిర్మించడానికి ఆధునిక పద్ధతులపై ఆలోచనలు మార్పిడి చేయబడతాయి. అంతేకాకుండా, పోరాట ఇంజనీరింగ్ మరియు పోరాట వైద్య పనులకు సం బంధించిన కసరత్తుల కోసం రిహార్స ల్స్ నిర్వహిస్తారు. వ్యాయామం ధ్రువీ కరణ వ్యాయామంతో ముగుస్తుంది, ఇందులో రెండు ఆగంతుకులు సాధిం చిన ప్రమాణాలు ప్రదర్శించబడతాయి. ఐక్యరాజ్యసమితి ఆగంతుకలను ప్రపంచవ్యాప్తంగా మోహరించడం వంటి పరిస్థితులకు అనుగుణంగా ఇరు పక్షాలు సాంకేతిక సైనిక కార్యకలాపాలను నిర్వహిస్తాయి.

కళాఖండాల స్మగ్లింగ్‌ను అరికట్టడానికి నివారణ చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:గత పదేళ్లలో విదేశాల నుంచి లభించిన పురాతన వస్తువులలో ఆస్ట్రేలియా, సింగపూర్, యూకే, యూఎస్ఏల నుంచి 31 పురాతన వస్తువులు తమిళనాడుకు చెందినవి.

చట్టవిరుద్ధంగా ఎగుమతి చేయబడిన భారతీయ పురాతన వస్తువులను స్వదేశానికి తరలించడం రాష్ట్రాలతో సంబంధం లేకుండా జరుగుతుంది. పురాతన వస్తువులు దొంగతనంగా నివేదించబడినప్పుడల్లా, సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయబడుతుంది మరియు దొంగిలించబడిన పురాతన వస్తువులను కనుగొనడానికి మరియు దాని అక్రమ ఎగుమతిని నిరోధించడానికి నిఘా ఉంచడానికి కస్టమ్ ఎగ్జిట్ ఛానెల్‌లతో సహా చట్ట అమలు సంస్థలకు 'లుక్ అవుట్ నోటీసు' జారీ చేయబడుతుంది. ఒకవేళ, ప్రాచీనతను గుర్తించినట్లయితే, రికవరీ కోసం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ASI) సమన్వయంతో సంబంధిత చట్టాన్ని అమలు చేసే సంస్థ ద్వారా కేసును కొనసాగిస్తారు.

భారతదేశం నుండి తరలించబడిన భారతీయ మూలానికి చెందిన పురాతన వస్తువులను తిరిగి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. భారతీయ మూలానికి సంబంధించిన ఏదైనా ప్రాచీనత విదేశాల్లో కనిపించినప్పుడల్లా, ASI వాటిని తిరిగి పొందడం కోసం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు/మిషన్‌లతో ఈ విషయాన్ని తీసుకుంటుంది. ASI 1976 నుండి 2023 వరకు విదేశాల నుండి 357 పురాతన వస్తువులను తిరిగి పొందింది, వీటిలో 344 పురాతన వస్తువులు 2014 నుండి తిరిగి పొందబడ్డాయి.

ఈ సమాచారాన్ని ఈరోజు లోక్‌సభలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి.కిషన్‌రెడ్డి తెలిపారు.

విద్యాంజలి ప్లాట్‌ఫారమ్ 2023 డిసెంబర్ 13 నుండి 18 వరకు అప్‌గ్రేడేషన్ మరియు మెయింటెనెన్స్‌లో ఉంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:విద్యాంజలి, పాఠశాల వాలంటీర్ చొరవ సెప్టెంబరు 2021లో ప్రారంభించబడింది. ప్రస్తుతం, 6,84,974 ప్రభుత్వ మరియు ప్రభుత్వ-సహాయక పాఠశాలలు విద్యాంజలి పోర్టల్‌లోకి సజావుగా ప్రవేశించాయి, సుమారు 60.61 లక్షల మంది పిల్లలు అమూల్యమైన స్వచ్ఛంద మద్దతుతో ప్రయోజనం పొందుతున్నారు, పాఠశాలలు నివేదించాయి. .

శ్రేష్ఠతకు నిబద్ధతతో మరియు వాటాదారుల అభిప్రాయం ద్వారా మార్గనిర్దేశం చేయబడి, విద్యాంజలి పోర్టల్ సరైన వినియోగదారు-స్నేహపూర్వకతను నిర్ధారించడానికి నిరంతర మెరుగుదలకు లోనవుతుంది.విద్యాంజలి పోర్టల్ అప్‌గ్రేడేషన్ కోసం, సిస్టమ్ 13 డిసెంబర్, 2023, 10:00 ంఓ నుండి 18 డిసెంబర్, 2023, 02:00 ఖఓ వరకు నిర్వహణలో ఉంటుంది. ఈ వ్యవధిలో, పోర్టల్‌కి యాక్సెస్ తాత్కాలికంగా అందుబాటులో ఉండదని వినియోగదారులు దయచేసి సలహా ఇస్తున్నారు. మేము మీ అవగాహనను అభినందిస్తున్నాము మరియు అందరికీ మరింత సుసంపన్నమైన విద్యాంజలి అనుభవాన్ని ఆవిష్కరించడానికి ఎదురుచూస్తున్నాము.

ఆత్మీయ ఆహ్వానము

చైతన్య విద్యాసంస్థలు

ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యా సంస్థల
సంయుక్త ఆధ్వర్యంలో
శ్రీ రాజరాజ నరేంద్రులవారి పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల నీరాజనంగా
పవిత్ర గోదావరి నదీ తీరాన, రాజమహేంద్రవరంలో రాజరాజ నరేంద్రుని వేదికపై అత్యంత వైభవంగా
2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు 2024
ఆంధ్రదేవ జయతే !

సమయం:
2024, జనవరి 5,6,7
శుక్ర, శని, ఆదివారాలలో, ఉదయం: 8.30 గంటల నుండి

వేదిక:
గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి (గైట్)
కళాశాల ప్రాంగణం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్

డా. గజల్ శ్రీనివాస్ (డి.లిట్)
గజల్ మాస్ట్రో
అధ్యక్షులు, ఆంధ్ర సారస్వత పరిషత్

శ్రీ కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్యరాజు)
వ్యవస్థాపక అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థలు
మాజీ శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్

ప్రధాన కార్యదర్శి : శ్రీ చక్రావధానుల రెడ్డప్ప ధవేజ 9703115588
ముఖ్య సమన్వయకర్త: శ్రీ కే.శేరాజు రామప్రసాద్ 9000734466
సంచాలకులు - కవిసమ్మేళనం: డా. ఎస్.ఆర్.ఎస్.కొల్లూరి 9247272066
సంచాలకులు - కథా పఠనం: కొత్తగూడెం రాజేష్ 9989723989

వడ్ల కొనుగోలుకు ఎలక్ట్రానిక్ తూకం యంత్రమే వాడాలి

-పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్

రంగా రెడ్డి డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్); వడ్ల కొనుగోలు కేంద్రాల్లో,రైస్ మిల్లు ల్లో కూడా విద్యుత్ (ఎలక్ట్రానిక్) తూకం యంత్రమే ఉపయోగించాలని, బాట్లు ఉపయోగించవద్దని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు సోమవారం నాడు ఆయన కందుకూరు పరిసర ప్రాంతాల్లో పలు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..కనీస మద్దతు ధర తో సేకరిస్తున్న వడ్ల ను రైతుల వద్ద నుంచి కొనేటప్పుడు పారదర్శకత కు ప్రాధాన్యం ఉండాలనీ సూచించారు. జాతీయ రహదారి పై పలు చోట్ల వడ్లు ఆర పోసిన రైతు ల ను కలిసి,ప్రభుత్వం చెల్లిస్తున్న కనీస మద్దతు ధర పై అవగాహన కలిగించారు. పంట ను ఏ,బి గ్రేడ్ రకాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు, సేకరణ విషయంలో రైతులకు ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. దళారుల ను నమ్మవద్దు,మోసపోవద్దన్నారు. వడ్ల పరిమాణం పై తరుగు తీస్తున్నారు అన్న ఫిర్యాదులు వస్తే సదరు మిల్లు పై చర్య తీసుకుంటామన్నారు. రైతులకు అపోహ, అనుమానాల ను రఘునందన్ నివృత్తి చేశారు. దళారుల ను మిల్లర్లు సైతం ప్రోత్సహించవద్దని హెచ్చరించారు. ధాన్యనీ నాణ్యతా యుతంగా ఉంటే రైతే రాజు అని రఘునందన్ సుస్పష్టం చేశారు.

ఇద్దరు భారతరత్నల అనుబంధం మహాత్మాగాంధీ కాశీ విద్యాపీఠం మహిమాన్విత వారసత్వానికి నిదర్శనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:ఈరోజు (డిసెంబర్ 11, 2023) వారణాసిలో జరిగిన మహాత్మా గాంధీ కాశీ విద్యాపీఠం 45వ స్నాతకోత్సవం లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ సంస్థతో ఇద్దరు భారతరత్నల అనుబంధం మహాత్మాగాంధీ కాశీ విద్యాపీఠం మహిమాన్విత వారసత్వానికి నిదర్శనమన్నారు. భారతరత్న డాక్టర్ భగవాన్ దాస్ ఈ విద్యాపీఠానికి మొదటి వైస్ ఛాన్సలర్ మరియు మాజీ ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ సంస్థ యొక్క మొదటి బ్యాచ్ విద్యార్థి. ఈ సంస్థలోని విద్యార్థులు తమ ప్రవర్తనలో శాస్త్రి జీ జీవిత విలువలను అలవర్చుకోవాలని ఆశిస్తున్నట్లు ఆమె తెలిపారు.

మన దేశానికి స్వాతంత్ర్యం రావడానికి 26 ఏళ్ల ముందే గాంధీజీ ఊహించిన స్వయం ప్రతిపత్తి, స్వరాజ్యం లక్ష్యాలతో ఈ విద్యాపీఠం ప్రయాణం ప్రారంభమైందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం, సహాయ నిరాకరణ ఉద్యమం నుండి పుట్టిన సంస్థగా, మన గొప్ప స్వాతంత్ర్య పోరాటానికి సజీవ చిహ్నం. మహాత్మాగాంధీ కాశీ విద్యాపీఠంలోని విద్యార్థులందరూ స్వాతంత్ర్య పోరాటంలో మన జాతీయ ఆశయాల పతాకధారులని ఆమె అన్నారు. కాశీ విద్యాపీఠానికి మహాత్మాగాంధీ కాశీ విద్యాపీఠంగా నామకరణం చేయడం వెనుక ఉద్దేశం మన స్వాతంత్ర్య పోరాట ఆశయాలను గౌరవించడమేనని రాష్ట్రపతి అన్నారు. ఆ ఆదర్శాలను అనుసరించి దేశ ప్రగతికి సమర్ధవంతంగా తోడ్పాటు అందించడం అమృత్ కాల్ సందర్భంగా విద్యాపీఠ్‌ని స్థాపించిన జాతిపితలకు నిజమైన నివాళి.

ప్రాచీన కాలం నుంచి భారతీయ విజ్ఞాన సంప్రదాయానికి వారణాసి కేంద్రంగా ఉందని రాష్ట్రపతి అన్నారు. నేటికీ, ఈ నగరంలోని సంస్థలు ఆధునిక విజ్ఞానం మరియు విజ్ఞానాన్ని ప్రోత్సహించడంలో దోహదపడుతున్నాయి. మహాత్మాగాంధీ కాశీ విద్యాపీఠంలోని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు జ్ఞాన కేంద్రం యొక్క సంప్రదాయానికి అనుగుణంగా తమ సంస్థ యొక్క వైభవాన్ని నునంవన్నం చేయడం కొనసాగించాలని ఆమె కోరారు.

ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం యొక్క ముఖ్య లక్షణాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:ప్రధానమంత్రి సంగ్రహాలయను 14 ఏప్రిల్ 2022న గౌరవప్రదమైన ప్రధానమంత్రి ప్రారంభించారు. ఇది భారతదేశ ప్రధానమంత్రులందరి సహకారాన్ని గుర్తిస్తుంది మరియు సమాజంలోని ప్రతి తరగతి మరియు శ్రేణి నాయకులకు దేశానికి దోహదపడే అవకాశాన్ని మన ప్రజాస్వామ్యం ఎలా అందించిందో చూపిస్తుంది. కట్టడం. ఇది రెండు భవనాలలో విస్తరించి ఉన్న కొత్త డిజిటల్ మ్యూజియం. భవనం 1లో పాత తీన్ మూర్తి భవనం, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గ్యాలరీ, రాజ్యాంగ గ్యాలరీలు, తోషఖానా మరియు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రైవేట్ వింగ్ ఉన్నాయి. బిల్డింగ్ 2 శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నుండి డాక్టర్ మన్మోహన్ సింగ్ వరకు వచ్చిన ప్రధానమంత్రుల సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక సంస్కరణలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని ప్రదర్శిస్తుంది. ప్రతి గ్యాలరీ వారు భారత ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో వారు చేసిన సేవలను హైలైట్ చేస్తుంది.

ప్రధానమంత్రి సంగ్రహాలయలో 'అనుభూతి' పేరుతో సందర్శకులు ఎంగేజ్‌మెంట్ జోన్‌ను ఏర్పాటు చేశారు, ఇక్కడ సందర్శకులు 'ప్రైమ్‌మినిస్టర్‌తో సెల్ఫీ', 'వాక్ విత్ ప్రైమ్ మినిస్టర్', 'లెటర్ ఫ్రమ్ ప్రైమ్ మినిస్టర్' మరియు వాస్తుకళ మరియు సాంకేతిక అద్భుతాలను ప్రదర్శించే వర్చువల్ హెలికాప్టర్ రైడ్‌ను ఎంచుకోవచ్చు. ఒక దేశం. సందర్శకులు తాము ఎంగేజ్‌మెంట్ జోన్‌లో పాల్గొనాలనుకునే ప్రధానమంత్రిని ఎంచుకోవచ్చు. సందర్శకులు విజన్ 2047 ఫీడ్‌బ్యాక్ వాల్‌పై వారి స్ఫూర్తిదాయక సందేశాన్ని అందించవచ్చు అలాగే 'యూనిటీ చైన్'లో సమూహంలో పెద్ద గోడపై తమ ఉనికిని రికార్డ్ చేయవచ్చు. సంగ్రహాలయలో గోల్ఫ్ కార్ట్‌లు మరియు ప్రజలు సజావుగా వెళ్లేందుకు వీల్ చైర్లు, గైడ్‌లు/ఆడియో గైడ్‌లు, ఫలహారశాల మరియు సావనీర్ దుకాణం కూడా ఉన్నాయి.

మ్యూజియం దాని ప్రధాన మంత్రులచే మార్గనిర్దేశం చేయబడిన స్వతంత్ర భారతదేశ ప్రయాణాన్ని ప్రదర్శిస్తుంది. ప్రత్యేకించి వివిధ రాష్ట్రాల చరిత్రపై దృష్టి సారించడం లేదు.

ఈ సమాచారాన్ని ఈరోజు లోక్‌సభలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి.కిషన్‌రెడ్డి తెలిపారు.

విశాఖకు రాజధాని తరలింపుపై హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: క్యాంపు కార్యాలయాల ముసుగులో విశాఖపట్నానికి రాజధాని తరలింపు పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రోస్టర్ ప్రకారం బెంచ్ ముందుకు పిటిషన్ వచ్చిందని, విచారించిన తర్వాతే ఆదేశాలు జారీ చేస్తామని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. ఏపీ ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ అభ్యంతరం వ్యక్తం చేస్తుండడంతో దీనిపై మధ్యంతర పిటిషన్ వేసుకోవచ్చని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు. రాజధాని వ్యవహారాలను విచారించే త్రిసభ్య ధర్మాసనం లేదా పాలనాపరంగా ఏం చేయాలనే అంశంపై ప్రభుత్వమే ఆలోచించుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు. ఒకవేళ ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోతే తానే విచారిస్తానని హైకోర్టు న్యాయమూర్తి చెప్పడంతో ప్రభుత్వ న్యాయవాది ఒకే చెప్పారు.

ఈలోపు కార్యాలయాలు తరలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, అందువల్ల మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని పిటీషనర్ తరపు న్యాయవాది ఉన్నం మురళీధర్ హైకోర్టుని కోరారు. కార్యాలయాల తరలింపుపై ఇప్పటికిప్పుడు ఏమీ జరగదని, అది సుదీర్ఘ ప్రక్రియ అని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకి తెలిపారు. ప్రభుత్వం ఇలానే చెప్పి, మళ్లీ తిరిగి కార్యాలయాలను తరలించేందుకు అంతర్గత ఏర్పాట్లు చేస్తోం దని పిటీషనర్ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం వైపు నుంచి రాజధానిని తరలించకుండా ఆదేశాలు తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదికి ఆదేశించింది. దీంతో కేసు విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

'వికసిత్ భారత్ ఏ 2047: వాయిస్ ఆఫ్ యూథ్' ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:"ప్రగతి యొక్క మార్గసూచీ ని ప్రభుత్వం ఒక్కటే కాక దేశ ప్రజలు సైతం నిర్ణయించడం జరుగుతుంది; 'సబ్ కా ప్రయాస్' ద్వారానే 'వికసిత్ భారత్' నిర్మాణం జరుగవలసి ఉన్నది"

ప్రధాన మంత్రి శ్రీ నరంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా 'వికసిత్ భారత్ ఏ 2047: వాయిస్ ఆఫ్ యూథ్' ను ప్రారంభించారు. కార్యక్రమం లో భాగం గా ప్రధాన మంత్రి ఈ కార్యక్రమం యొక్క ఆరంభం లో రాజ్ భవన్ లలో ఏర్పాటు చేసిన కార్యశాలల్లో విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్ లర్ లు, సంస్థల ప్రముఖులు మరియు ఫేకల్టీ మెంబర్స్ ను ఉద్దేశించి ప్రసంగించారు.

వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు పోవాలన్న ఉద్దేశ్యం తో ఈ రోజు న వర్క్ శాపుల ను ఏర్పాటు చేసినందుకు గాను గవర్నరు లు అందరి కి అనేకానేక ధన్యవాదాల ను ప్రధాన మంత్రి తెలియజేస్తూ, తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. ఈ సంకల్పం విషయం లో ఈ రోజు ఒక ప్రత్యేకమైన సందర్భం అని ఆయన అన్నారు. వికసిత్ భారత్ 2047 యొక్క లక్ష్యాన్ని నెరవేర్చడం లో దేశం లోని యువత కు మార్గనిర్దేశం చేసే బాధ్యత ను సంబాళించేటువంటి స్టేక్ హోల్డర్స్ అందరిని ఒక చోటు కు తీసుకు వచ్చిన వ్యక్తుల తోడ్పాటుల ను ఆయన ప్రశంసించారు. ఏ వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసం లో విద్య బోధన సంస్థ ల పాత్ర చాలా ముఖ్యం అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఏ దేశం అయినా ఆ దేశం లోని ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే అభివృద్ధి చెందగలుగుతుంది అని ఆయన పేర్కొన్నారు. వర్తమాన కాలం లో వ్యక్తిత్వ వికాసాని కి ఉన్నటువంటి ప్రాముఖ్యాన్ని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, వాయస్ ఆఫ్ యూథ్ (యువ వాణి) వర్క్ శాప్ సఫలం అవ్వాలని శుభాకాంక్షల ను వ్యక్తం చేశారు.

ఏ దేశం యొక్క మనుగడ లో అయినా, చరిత్ర ఒక అవకాశాన్ని అనుగ్రహిస్తుంది, ఆ కాలం లో సదరు దేశం తన అభివృద్ధి యాత్ర లో పెద్ద పెద్ద అడుగుల ను వేసేందుకు వీలు ఉంటుంది అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశాని కి వచ్చే సరికి "ప్రస్తుతం ఈ తరహా అమృత కాలం కొనసాగుతున్నది", మరి "ఇది భారతదేశ చరిత్ర లో ఎటువంటి కాలఖండం అంటే ఈ తరుణం లో దేశం భారీ ముందంజ ను వేయబోతున్నది" అని ప్రధాన మంత్రి అన్నారు. చుట్టుప్రక్కల గల అనేక దేశాల ను గురించి ఆయన ఉదాహరిస్తూ, ఆ దేశాలు ఒక నిర్దిష్ట కాలం లో ఎంతటి పెద్ద పెద్దవైన అంగలను వేశాయి అంటే అవి అభివృద్ధి చెందిన దేశాలు గా మారిపోయాయి అన్నారు. "భారతదేశం విషయాని కి వస్తే, ఈ కాలం సరి అయినటువంటి కాలం గా ఉంది" అని ఆయన అన్నారు. ఈ అమృత కాలం లో ప్రతి ఒక్క క్షణాన్ని ఉపయోగించుకోవాలి అని ఆయన చెప్పారు.

స్వేచ్ఛ కోసం సాగిన గౌరవశాలి సంఘర్షణ ప్రేరణ ను ఇచ్చింది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. ఆ కాలం లో జరిగిన ప్రతి ఒక్క ప్రయాస ఉదాహరణ కు సత్యాగ్రహం, క్రాంతికారి పథం, సహాయ నిరాకరణ, స్వదేశీ ఉద్యమం, సామాజిక సంస్కరణలు, విద్య బోధన రంగ సంబంధి సంస్కరణ లు.. ఇవి అన్నీ స్వాతంత్ర్యం సాధన దిశ లో మహత్వపూర్ణమై నటువంటి అడుగులు గా పరిణమించాయి అని ఆయన వివరించారు. ఆ కాలం లో కాశీ, లక్నో, విశ్వ భారతి, గుజరాత్ విద్యాపీఠ్, నాగ్ పుర్ విశ్వవిద్యాలయం, అన్నామలై, ఆంధ్ర , ఇంకా యూనివర్సిటీ ఆఫ్ కేరళ వంటి విశ్వవిద్యాలయాలు దేశ ప్రజల అంతరాత్మ ను బలపరచాయి అని ఆయన వివరించారు. దేశాని కి స్వాతంత్ర్యం కోసం అంకితం చేసుకొన్న యువత తాలూకు ఒక తరం యావత్తు ముందుకు వచ్చింది, ఆ తరం ప్రతి ప్రయత్నం స్వాతంత్ర్యం సాధన లక్ష్యం మీదే కేంద్రితం అయింది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "ప్రస్తుతం ప్రతి ఒక్క సంస్థ, ప్రతి వ్యక్తి కూడా వారి ప్రతి కార్యం వికసిత్ భారత్ ఆవిష్కరణ కోసమే లి అనే సంకల్పం తో సాగాలి. మీ యొక్క ధ్యేయాలు, మీ యొక్క సంకల్పాలు అన్నీ ఒకే ఒక్క లక్ష్యాన్ని కలిగివుండాలి, అది ఏమిటి అంటే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఆవిష్కరించాలి అనేదే" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశాన్ని త్వరిత గతి న ఒక అభివృద్ధి చెందిన దేశం గా తీర్చిదిద్దడం కోసం ఏయే మార్గాల లో పయనించాలి అనేది గురువు లు మరియు విశ్వ విద్యాలయాల ఆలోచనలను చేయాలి. అంతేకాదు, అభివృద్ధి చెందిన దేశం గా మారేందుకు మెరుగుదల అనేది ఏయే నిర్దిష్ట రంగాల లో జరగాలో అనేది కూడా గుర్తించాలి అని ప్రధాన మంత్రి నొక్కి పలికారు.

దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులతోపాటు యువతరం శక్తి సామర్థ్యాలను కూడా సమష్టి లక్ష్యమైన వికసిత భారతం వైపు మళ్లించాల్సిన అవశ్యకతను ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. వైవిధ్యంతో నిండిన ఆలోచనల గురించి ప్రస్తావిస్తూ- వికసిత భారతం నిర్మాణ కృషి లో వాటన్నిటినీ సమన్వయం చేసుకుంటూ ప్రధాన స్రవంతితో అనుసంధానించాలని ఆయన సూచించారు. వికసిత భారతంఏ2047 కల సాకారానికి సహకరించడంలో ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా ముందడుగ వేయాలని శ్రీ మోదీ కోరారు. ఈ కార్యక్రమంలో మరింత ఎక్కువ సంఖ్యలో యువతను అనుసంధానించేలా దేశంలోని ప్రతి కళాశాల, విశ్వవిద్యాలయం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వికిసిత భారతం సంబంధిత ఆలోచనలను ఆహ్వానిస్తూ ఒక పోర్టల్ ప్రారంభించినట్లు ప్రధాని ప్రస్తావించారు దీనిద్వారా 5 విభిన్న ఇతివృత్తాలపై ఎవరైనా సూచనలు, సలహాలు ఇవ్వవచ్చు. "వీటి నుంచి 10 ఉత్తమ సూచనలకు బహుమతి కూడా ఉంటుంది. కాబట్టి, మీరు 'మై గవ్' (ఓఎ ఉనీల)ద్వారా మీ సలహాలు, సూచనలు పంపవచ్చు" అని ప్రధాని చెప్పారు. అలాగే "ఇండియా, ఐడియా అనే పదాలు ఆంగ్ల అక్షరం 'ఐ'తో మొదలవుతాయి. అదేవిధంగా అభివృద్ధి కూడా 'ఐ' (నా)తోనే ప్రారంభం కావాలని ప్రతి ఒక్కరూ సంకల్పించాలి" అని ప్రధాని ఉద్బోధించారు.

జాతీయ ప్రయోజనాలకు అగ్ర ప్రాధాన్యమిచ్చే అమృత తరాన్ని సృష్టించడమే ఈ సూచనల స్వీకరణ కసరత్తు లక్ష్యమని ప్రధాని వెల్లడించారు. విద్య, నైపుణ్యాలతో నిమిత్తం లేకుండా పౌరులందరిలోనూ జాతీయ ప్రయోజనాలు, పౌర విజ్ఞానం విషయంలో అప్రమత్తత అవశ్యమని పిలుపునిచ్చారు. "పౌరులు ఏ పాత్రలోనైనా కర్తవ్యం నిర్వర్తించగలిగినప్పుడే దేశం ముందంజ వేస్తుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. జల సంరక్షణ, విద్యుత్తు పొదుపు, వ్యవసాయంలో రసాయనాల వాడకం తగ్గింపు, ప్రజా రవాణా వినియోగం వంటివి సహజ వనరుల సంరక్షణలో కీలకమని ఆయన ఉదాహరించారు. పరిశుభ్రత కార్యక్రమానికి కొత్త శక్తినివ్వడం, జీవనశైలి సమస్యలకు పరిష్కారం, మొబైల్ ఫోన్లకు అతీతంగా బాహ్య ప్రపంచాన్వేషణ మార్గాలను యువతకు సూచించా ల్సిందిగా విద్యావేత్తల సమాజానికి ప్రధాని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులకు వారే ఆదర్శప్రాయులుగా నిలవాలని కోరారు. పాలనలోనూ సామాజిక దృక్పథం ప్రతిబింబిస్తోం దని, పట్టభద్రులైన యువత కనీసం ఏదో ఒక వృత్తిలో నైపుణ్యం కూడా సాధించాలని సూచించారు. "ఈ అంశాలపై సమగ్ర మేధా మథనంతో కూడిన ప్రక్రియను మీరు ప్రతి పాత్రలో, ప్రతి సంస్థలో, జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు.

మన దేశం 'వికసిత భారతం'గా రూపొందే కాలాన్ని ప్రధాని సంవత్సరాంత పరీక్షతో పోల్చారు. విద్యార్థుల లో విశ్వాసం, సన్నద్ధత, అంకితభావం ప్రోది చేయడంతోపాటు లక్ష్య సాధనకు అవసరమైన క్రమశిక్షణ దిశగా వారి కుటుంబాలు పోషించే పాత్రను ఆయన గుర్తుచేశారు. అదే తరహాలో దేశ పౌరులుగా మన కోసం మనం ఒక పరీక్షలో ఉత్తీర్ణతకు గడువు నిర్దేశించుకున్నామని ఆయన వ్యాఖ్యానించారు. "వికసిత భారతం పరీక్షలో నెగ్గేందుకు మన ముందు 25 ఏళ్ల అమృత కాలం అందుబాటులో ఉంది. కాబట్టి ఈ లక్ష్యం చేరడానికి మనం 24 గంటలూ శ్రమించాలి. సకుటుంబ సమేతంగా మనం సృష్టించుకోవాల్సిన వాతావరణం ఇదే" అని ప్రధాని ఉద్ఘాటించారు.

వేగంగా పెరుగుతున్న దేశ జనాభాకు యువత సాధికారత కల్పిస్తోందని శ్రీ మోదీ పేర్కొన్నారు. రాబోయే 25-30 ఏళ్లలో పనిచేయగల వయోజనం సంఖ్యపరంగా భారత్ అగ్రగామిగా ఉంటుందని, ప్రపంచం కూడా ఈ వాస్తవాన్ని గుర్తిస్తుందని తెలిపారు. "మార్పు తేగలిగినదీ, ఆ మార్పును అనుభవించేదీ కూడా యువశక్తే"నని ప్రధాని మోదీ అన్నారు. ఆ మేరకు నేటి కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లోని యువత భవిష్యత్తుకు రానున్న 25 ఏళ్లు నిర్ణయాత్మకం కానున్నాయని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో కొత్త కుటుంబాలను, సమాజాన్ని సృష్టించబోయేది కూడా యువతరమే నని పేర్కొన్నారు. కాబట్టి వికసిత భారతం ఎలా ఉండాలో నిర్ణయించుకునే హక్కు వారికే ఉందన్నారు. ఈ స్ఫూర్తితో దేశంలోని ప్రతి యువకుడినీ వికసిత భారతం కార్యాచరణ ప్రణాళికతో అనుసంధానించాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంపై విధాన వ్యూహంలో భాగమయ్యేలా యువగళాన్ని మలచాలని నొక్కిచెప్పారు. ఈ దిశగా కీలక పాత్ర పోషించాల్సింది యువతరంతో గరిష్ఠ సంబంధాలుగల విద్యా సంస్థలేనని స్పష్టం చేశారు.

చివరగా- దేశ ప్రగతి ప్రణాళికను నిర్ణయించేది ప్రభుత్వం ఒక్కటి మాత్రమే కాదని, అందులో తనవంతు పాత్ర పోషించాల్సిన బాధ్యత జాతి మొత్తానికీ ఉంటుందని ప్రధాని నొక్కిచెప్పారు. ఎంత భారీ సంకల్పమైనా సమష్టి కృషి.. అంటే- ప్రజా భాగస్వామ్యంతో సులభ సాధ్యం కాగలదని చెబుతూ- ఆ మేరకు "ప్రతి పౌరుడూ తన ఆలోచనను పంచుకోవాలి... కార్యాచరణలో క్రియాశీల భాగస్వామి కూడా కావాలి" అని శ్రీ మోదీ దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు పరిశుభ్ర భారతం, డిజిటల్ భారతం కార్యక్రమాలతోపాటు కరోనా విధ్వంసం నుంచి పునరుత్థానం, 'స్థానికతే మన నినాదం' (వోకల్ ఫర్ లోకల్) వంటివి సమష్టి కృషి శక్తిని ప్రస్ఫుటం చేస్తున్నాయని ఆయన ఉదాహరించారు. కాబట్టి "వికసిత భారతం నిర్మించడం సమష్టి కృషితోనే సాధ్యం" అని ప్రధానమంత్రి ముక్తాయించారు. ఈ దిశగా ప్రస్తుత కార్యక్రమానికి హాజరైన మేధావులపై ఎన్నో ఆశలు, అంచనాలున్నాయని శ్రీ మోదీ పునరుద్ఘాటించారు. వారంతా దేశ ప్రగతి దృక్కోణం రూపకర్తలు, యువశక్తికి మార్గనిర్దేశం చేసే మేధావులు కావడమే ఈ ఆకాంక్షలకు కారణమని తెలిపారు. వికసిత భారతం మరింత నునంవన్నం కాగల సూచనలు, సలహాలివ్వాలని వారిని కోరారు. ఆ మేరకు "ఉజ్వల దేశ భవిష్యత్తును రచించే దిశగా ఇదొక గొప్ప కార్యక్రమం" అంటూ ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగించారు.

దేశ ప్రగతి కోసం జాతీయ ప్రణాళికల రూపకల్పన, ప్రాథమ్యాలు, లక్ష్యాలకు సంబంధించి యువతరానికి చురుకైన పాత్ర కల్పించే దిశగా ప్రధానమంత్రి దూరదృష్టికి అనుగుణంగా 'వికసిత భారతంఏ2047: యువగళం' కార్యక్రమం వారికి ఒక వేదికను సమకూరుస్తుంది. ఈ దృక్కోణానికి యువతరం తమ ఆలోచనలను జోడించడం కోసం ఈ వేదికను వాడుకుంటారు. ఈ దిశగా వారికి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసే కార్యశాలలు వికసిత భారతంఏ2047 కోసం సూచనలు, సలహాల స్వీకరణలో కీలకంగా ఉంటాయి.

మనం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకునే నాటికి దేశాన్ని వికసిత భారతంగా రూఎ'వికసిత భారతంఏ2047' లక్ష్యం. ఇందులో ఆర్థిక వృద్ధి, సామాజిక ప్రగతి, పర్యావరణ సుస్థిరత, సుపరిపాలన సహా అభివృద్ధి సంబంధిత వివిధ అంశాలు అంతర్భాగంగా ఉంటాయి.

11 హత్యలు చేసిన తాంత్రికుడు అరెస్ట్

నాగర్ కర్నూలు, డిసెంబర్ 12:పూజలు పేరుతో గుప్తనిధులు, ఉద్యోగాలు, మంచి అవకాశాలు.. ఇలాంటి అనేక రకాల కారణాలతో జనాలను మభ్యపెట్టి, మాయచేసి.. మోసం చేయడం.. ఆ తరువాత వారిని హత్య చేసిన తాంత్రికుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.. వరస హత్యల కేసును ప్రతిష్టాత్మకంగా భావించిన నాగర్ కర్నూలు పోలీసులు సిరియల్ కిల్లర్ ఆర్ సత్యనారాయణను అరెస్ట్ చేశారు.. ఈ అరెస్ట వివరాలను డిఐజి చౌహాన్ విలేకరులకు తెలిపారు..

అతడు మొత్తం 11 హత్యలు చేసినట్లు వెల్లడించారు.. అతడిపై పలు జిల్లాలలో కేసులు నమోదైనట్లు చెప్పారు. రెండేళ్ల క్రితం గుప్త నిధుల కోసం ఓ కుటుంబంలోని నలుగురిని చంపేశాడు ఈ తాంత్రికుడు. ఇటీవల ఉద్యోగం ఇప్పిస్తానని ఓ వ్యక్తి దగ్గర డబ్బులు తీసుకుని ఆ తరువాత అతను ఉద్యోగం రాకపోవడంతో ప్రశ్నించడంతో.. అతనిని కూడా చంపేశాడు. ఇలా వివిధ ప్రాంతాలలో పూజలు పేరుతో డబ్బుల వసూలు చేసి ఆ తర్వాత వారిని హత్యలు చేశాడు. హైద్రాబాద్ లో ఓ హత్య కేసుతో ఈ తాంత్రికుడి డొంక అంతా కదిలిందన్నారు. ఈ కేసులో పోలీసులకు చిన్న క్లూ దొరికడంతో దాన్ని పట్టుకుని దర్యాప్తు చేస్తుంటే.. అసలు విషయం అంతా వెలుగులోకి వచ్చింది. అసలు హంతకుడు ఎవరో తేలడంతో పాటు అతను ఇప్పటికే 11 హత్యలు చేసిన సీరియల్ కిల్లర్ అని తేలడంతో పోలీస్ బాసులు షాక్ ఖంగుతిన్నారు. దీంతో దర్యాప్తును ముమ్మరం చేసి అసలు నేరస్థుడిని కటకటాలలోకి నెట్టారు

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల పాఠశాలలకు ప్రవేశం కోసం ప్రభుత్వం యొక్క పరిష్కార చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:విద్య రాజ్యాంగం యొక్క ఉమ్మడి జాబితాలో ఉంది మరియు చాలా పాఠశాలలు సంబంధిత రాష్ట్ర మరియు UT ప్రభుత్వాల డొమైన్‌లో ఉన్నాయి. పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్య (RTE) చట్టం, 2009 ప్రకారం రాష్ట్ర మరియు UT ప్రభుత్వాలు తగిన ప్రభుత్వాలు, మరియు నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా పాఠశాలల్లో తాగునీరు మరియు టాయిలెట్ సౌకర్యాలతో సహా పాఠశాల మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యత మరియు ఆదేశాన్ని కలిగి ఉంటాయి. RTE చట్టం, 2009 షెడ్యూల్‌లో మరియు సంబంధిత రాష్ట్ర RTE నిబంధనల ప్రకారం.

సమగ్ర శిక్షా యొక్క కేంద్ర ప్రాయోజిత పథకం 2018-19లో ప్రారంభించబడింది, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్య (IE కోసం CwSN) కోసం ఒక ప్రత్యేక సమగ్ర విద్య భాగం ఉంది, ఇది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వైకల్యాలు ఉన్న అన్ని అలిఖాఔలను కవర్ చేస్తుంది. వికలాంగుల హక్కులు (RPwD) చట్టం, 2016 వినికిడి లోపం మరియు ప్రసంగం మరియు అభ్యాస వైకల్యంతో సహా. ఇది ప్రభుత్వ, ప్రభుత్వ-సహాయక మరియు స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న ప్రీ-ప్రైమరీ నుండి XII తరగతి వరకు నిరంతరాయంగా CwSN యొక్క విద్యను చూడాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ భాగం ద్వారా, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల గుర్తింపు మరియు మూల్యాంకన శిబిరాల నిర్వహణ, సహాయాలు, ఉపకరణాలు మరియు సహాయక పరికరాలను అందించడం, రవాణాకు మద్దతు, స్కైబ్ మరియు ఎస్కార్ట్ భత్యం, బ్రెయిలీ పుస్తకాలు మరియు పెద్దవి వంటి నిర్దిష్ట విద్యార్థి ఆధారిత జోక్యాల ద్వారా CwSN మద్దతు అందించబడుతుంది. దృష్టి లోపం ఉన్న పిల్లలకు పాఠ

కేంద్ర క్రీడా మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ తొలిసారిగా ఖేలో ఇండియా పారా గేమ్స్

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:భారత ప్రభుత్వంలోని కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మరియు సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, న్యూఢిల్లీలోని ఐఐ జాదవ్ ఇండోర్ హాల్‌లో జరిగిన అబ్బురపరిచే కార్యక్రమంలో ఖేలో ఇండియా పారా గేమ్స్ 2023ని అధికారికంగా ప్రారంభించారు.

డిసెంబరు 10 మరియు 17 మధ్య ఢిల్లీలోని మూడు వేదికలలో జరిగే ఈ గేమ్స్‌లో 32 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు సర్వీసెస్ స్పోర్ట్స్ బోర్డు నుండి 1450 మంది పాల్గొననున్నారు.

హిమాచల్ ప్రదేశ్ పోలీస్ బ్యాండ్ వారి మెలోడీ దేశభక్తిని ప్రేరేపించే అద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శించింది. అధికారులచే కల్బెలియా నృత్య ప్రదర్శన కూడా ఉంది, ఆ తర్వాత పారా డ్యాన్స్‌ను వర్ణించే 'వి ఆర్ వన్' బృందంలోని నృత్య కళాకారులచే పెప్పీ బృందం జరిగింది. ప్రారంభ వేడుకలో ఆటల గీతం బాల్ రోలింగ్‌ను సెట్ చేయగా, 'ఎవల్యూషన్ ఆఫ్ పారా గేమ్స్' అనే అంశంపై ఒఇఇ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకర్షించింది.

పారా స్పోర్ట్స్‌లో దిగ్గజాలతో పాటు దీపా మాలిక్, భావినా పటేల్, సుమిత్ అంటిల్ మరియు మరిన్ని, శ్రీ అనురాగ్ ఠాకూర్ ఖేలో ఇండియా పారా గేమ్స్‌ను ప్రారంభించే ముందు టార్చ్ రిలేలో పాల్గొన్నారు.

"దేశ స్పోర్ట్స్ ఎకో సిస్టమ్‌లో కొత్త కదలిక కోసం బాల్ రోలింగ్‌ను ఏర్పాటు చేస్తూ తొలిసారిగా ఖేలో ఇండియా పారా గేమ్స్ జాతీయ రాజధానిలో జరుగుతున్నందున ఇది భారతీయ క్రీడలకు చారిత్రాత్మక క్షణం. ఈ చొరవ అథ్లెట్లందరికీ వారి సామర్థ్యాలతో సంబంధం లేకుండా సమాన అవకాశాలను అందించడానికి ఒక ముఖ్యమైన అడుగు. ఖేలో ఇండియా పారా గేమ్స్ కొత్త భారతదేశాన్ని సూచిస్తాయి" అని శ్రీ అనురాగ్ ఠాకూర్ అన్నారు.

పాల్గొనేవారిని ప్రోత్సహిస్తూ, శ్రీ అనురాగ్ ఠాకూర్, "ఇక్కడకు వచ్చి పాల్గొనడానికి మీరు చేస్తున్న కృషిని గుర్తించడం చాలా గర్వంగా అనిపిస్తుంది. క్రీడల కోసం ఇక్కడకు వచ్చిన అథ్లెట్లు మరియు అధికారులతో సహా 3000 మందికి పైగా ఉన్నారు మరియు మొత్తం 276 బంగారు పతకాలు పట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి అథ్లెట్‌కు నేను శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ (MYAS) కృషిని అభినందిస్తూ, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మరియు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ నిసిత్ పర్మానిక్ ఇలా అన్నారు. వికలాంగ్ అనే పదానికి బదులు దివ్యాంగ్ అనే పదాన్ని అమలు చేసిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, వికలాంగులు అనే పదాన్ని ఉపయోగించకుండా వారిని డిఫరెంట్లీ-ఏబుల్డ్ అని పిలవాలని పట్టుబట్టారు. అతని దూరదృష్టితో కూడిన ప్రయత్నాలే వారి ఆలోచనలను మార్చుకునేలా ప్రోత్సహిస్తున్నాయి.

"ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా భారతీయ క్రీడలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో కృషి చేసినందుకు శ్రీ అనురాగ్ ఠాకూర్ మరియు MYA మొత్తం బృందాన్ని కూడా నేను అభినందిస్తున్నాను, 2030 నాటికి ఆసియా పారా గేమ్స్‌లో భారతదేశం 200 కంటే ఎక్కువ పతకాలను కైవసం చేసుకుంటుందనడంలో సందేహం లేదు" అతను జోడించాడు.ఖేలో ఇండియా పారా గేమ్స్ నిర్వహించడం వెనుక కేంద్ర ప్రభుత్వ లక్ష్యం పారా అథ్లెట్లందరికీ సాధికారత కల్పించడమే. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కీలక పథకాలను ప్రారంభించింది.

ప్రారంభ ఖేలో ఇండియా పారా గేమ్స్ మూడు వేదికలలో నిర్వహించబడుతున్నాయి - ఇందిరా గాంధీ స్టేడియం, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం మరియు కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్. ఏడు పారా స్పోర్ట్స్ అథ్లెటిక్స్, షూటింగ్, ఆర్చరీ, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ మరియు వెయిట్ లిఫ్టింగ్ విభాగాల్లో పోటీలు జరుగుతాయి. శీతల్ దేవి, భవినా పటేల్, అశోక్ మరియు మరికొందరు భారతదేశపు అగ్రశ్రేణి అంతర్జాతీయ పారా స్టార్లు పాల్గొంటారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ మరియు ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్ అఖండ విజయం సాధించిన తర్వాత, ఇప్పుడు ఖేలో ఇండియా పారా గేమ్స్ నిర్వహించబడుతున్నాయి మరియు ఖేలో ఇండియా పారా గేమ్స్ మొదటిసారిగా నిర్వహించబడటం పట్ల దేశ రాజధానిలో సంబరాల వాతావరణం నెలకొంది. ఈ వారం రోజుల పాటు జరిగే ఈ క్రీడా ఉత్సవం అందరినీ కలుపుకుపోవడానికి చిహ్నంగా ఉంటుంది, అలాగే మానవ గౌరవాన్ని కూడా జరుపుకుంటుంది.

ఫైబర్ నెట్ కేసు విచారణను సుప్రీం కోర్టు జనవరి 17కు వాయిదా

న్యూఢిల్లీ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఫైబర్ నెట్ కేసు విచారణను సుప్రీం కోర్టు జనవరి 17కు వాయిదా వేసింది. ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ కేసులో 17 ఏపై తీర్పు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో విచారణ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఈరోజు సుప్రీంలో జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేది ధర్మాసనం ముందు ఫైబర్ నెట్ కేసు విచారణకు వచ్చింది. స్కిల్ కేసులో 17 ఏపై తీర్పు వెలువరించాల్సి ఉన్నందున ఫైబర్ నెట్ కేసును జనవరి 17కి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. అంతవరకూ చంద్రబాబుపై ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఫైబర్ నెట్ కేసు గురించి కూడా చంద్రబాబు మాట్లాడకుండా నిలువరించాలని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు మాట్లాడటం లేదని ఆయన తరపు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా స్పష్టం చేశారు. ఏఏజీ, డీజీపీలు మాత్రమే ఢిల్లీ, హైదరాబాద్‌లలో విలేకరుల సమావేశం పెట్టి కేసు గురించి మాట్లాడుతున్నారని సిద్ధార్థ లూథ్రా తెలిపారు. కేసు గురించి ఎవరేం మాట్లాడారో అఫిడవిట్ దాఖలు చేయాలని ఇరు తరపు న్యాయవాదులను ఆదేశిస్తూ.. ఇరు వర్గాలు సంయమనం పాటించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది.

టైమ్‌లెస్ కంపోజిషన్స్ ద్వారా కనకదుర్గ ఆలయంలో ఖగోళ ఆనందాన్ని ఆవాహన చేయడం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:విజయవాడలోని కృష్ణవేణి సంగీత నీరాజనంలో రెండవ రోజు ఈరోజు భక్తిగీతాలతో ప్రఖ్యాత కర్నాటక గాయకులు మరియు సంగీత విద్వాంసులతో అద్భుతమైన ప్రదర్శనలు జరిగాయి. కనక దుర్గ దేవాలయం యొక్క పవిత్రమైన నేపథ్యానికి వ్యతిరేకంగా సంగీత సంస్కృతి మరియు ఆధ్యాత్మికత యొక్క ఆత్మను శాంతింపజేసే వేదుకతో రోజు ప్రారంభమైంది. పవిత్రమైన కృష్ణా నది ఒడ్డున ఇంద్రకీలాద్రి కొండపై ఉన్న శ్రీ కనక దుర్గమ్మ దేవస్థానం చారిత్రక సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందిన విజయవాడలో ఒక ప్రముఖ పర్యాటక ఆకర్షణ. చెన్నైకి చెందిన శ్రీమతి వి సుమిత్ర అందించిన దేవి కృతిస్ యొక్క మంత్రముగ్ధులను చేసే ప్రదర్శన తరువాత శ్రీ. సౌమ్య, ఓ శ్రీరామ ప్రసాద్, రవి మల్లాది, నాగమణి శ్రీనాథ్ మరియు ఆమె విద్యార్థులతో సహా ప్రముఖ కళాకారులు కనక దుర్గా దేవిని కీర్తిస్తూ కృతిన్ బృందం ప్రదర్శనను అందించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రదర్శనలు విష్ణుబొట్ల సోదరీమణులచే భద్రాచల రామదాసు కృతి యొక్క అద్భుతమైన ప్రదర్శనతో ప్రారంభమయ్యాయి. శ్రీరామ్ జొన్నలగడ్డ చేసిన శక్తివంతమైన నామసంకీర్తన ప్రదర్శన ద్వారా ప్రేక్షకులు ఖగోళ యాత్రను ప్రారంభించారు.

తుమ్మలపల్లి కళాక్షేత్రంలోని సంగీత సింఫొనీ, బెంగళూరుకు చెందిన విద్యార్థులచే మైసూర్ వాసుదేవాచారి మరియు వీణా కుప్పియర్‌ల స్వరకల్పనల సమూహ రెండరింగ్‌తో ప్రారంభమైన పునరుజ్జీవన సెషన్‌లతో లంచ్ తర్వాత తిరిగి ప్రారంభమైంది. మోదుమూడి సుధాకర్ మరియు అతని శిష్యులు, భరత్ సుందర్, బహుముఖ సంగీత విద్వాంసుడు, శ్రీ. సౌమ్య మరియు మల్లాది బ్రదర్స్ (రవి మల్లాది మరియు ఓ శ్రీరామ ప్రసాద్) నిష్ణాతులైన ద్వయంతో సహా శాస్త్రీయ సంగీత విద్వాంసులు కర్నాటక గాత్రం యొక్క అద్భుతమైన ప్రదర్శనలు అద్భుతమైన సంగీతానికి మార్గం సుగమం చేశాయి. రోజు ఉత్సవాలకు దగ్గరగా.

సంగీత విద్వాంసులు మరియు సంగీత కళాశాలల విద్యార్థులు విజయవాడలో పెద్ద సంఖ్యలో తరలివచ్చి భారతీయ శాస్త్రీయ సంగీతం యొక్క అద్భుతమైన వారసత్వం గురించి తెలుసుకుంటూ ప్రఖ్యాత సంగీత విద్వాంసుల అద్భుతమైన ప్రదర్శనలను ఆస్వాదించారు. విజయవాడలోని బెర్మ్ పార్క్, పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న క్రాఫ్ట్ మరియు ఫుడ్ ఫెస్టివల్‌కు సందర్శకుల నుండి అద్భుతమైన స్పందన లభించింది, వారు స్థానిక సాంప్రదాయ హస్తకళలు మరియు చేనేత వస్త్రాల ప్రదర్శన మరియు విక్రయాలలో సృజనాత్మకత, వంటకాలు మరియు సంస్కృతిని ఆస్వాదించారు. శ్రీ జ్ఞాన్ భూషణ్, సీనియర్ ఆర్థిక సలహాదారు, పర్యాటక మంత్రిత్వ శాఖ మరియు CEO, NCHMCT వేదికను సందర్శించి, ప్రాంతంలోని కళాకారులతో సంభాషించారు. ఈ సందర్భంగా తిరుపతిలోని ఇండియన్ కులినరీ ఇనిస్టిట్యూట్‌లోని విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ స్టాల్‌లో తమ వంటకాల వంటకాలను, జాగ్రత్తగా తయారు చేసిన రుచికరమైన వంటకాలను ప్రదర్శించారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో కేటరింగ్ మరియు హాస్పిటాలిటీ సేవలను అందించడానికి ఉద్దేశించిన కృష్ణవేణి సంగీత నీరాజనంలో వాలంటీర్‌గా పాల్గొనే అవకాశాన్ని తిరుపతిలోని ఐసిఐ విద్యార్థులు ఆనందించారు.

2023 డిసెంబర్ 10-12 వరకు విజయవాడలో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సంగీత నాటక అకాడమీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిస్తోంది. ఈ మూడు రోజుల శాస్త్రీయ సంగీత మహోత్సవం నిర్వహించబడుతుంది. ప్రఖ్యాత సంగీతకారుల శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు, ప్రాంతీయ వంటకాల ప్రదర్శన మరియు విక్రయాలు, స్థానిక హస్తకళలు మరియు చేనేతతో సహా అనేక రకాల కార్యకలాపాలు.

మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని రద్దుచేయాలి.. ఆటో డ్రైవర్ల రాస్తారోకో..

ఆదిలాబాద్, డిసెంబర్ 12:నిర్మల్ జిల్లా మండల కేంద్రమైన కడెంలోని జాతీయ రహదారిపై ఇవాళ కడెం దస్తురాబాద్ మండలలోని ఆటో మ్యూజిక్ డ్రైవర్లు, యజమానులు రాస్తారోకో చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల తమ ఆటోలు నడవలేక తమ జీవనోపాధికి నష్టం కలుగుతుందన్నారు. ప్రతిరోజూ అధిక సంఖ్యలో మహిళలు ఆటోల్లో, టాటా మ్యాజిక్ వాహనంలో ప్రయాణించే వారని, దీంతో తాము ఉపాధి పొందే కుటుంబాన్ని పోషించే వాళ్లమని వారు పేర్కొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం వల్ల తమకు తమ కుటుంబాలకు తీవ్రంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని, తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో ఆందోళన చెందాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా సీఎం డౌన్ డౌన్ నినాదాలు చేశారు. అనంతరం కడెం మండల తహసిల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఆ తర్వాత ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ ను కలిసి ఆటో డ్రైవర్లు తమ గోడు వినిపించారు. ఇకనైనా ప్రభుత్వం పునరాలోచించి మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకమును రద్దు చేయాలని, తమ సమస్యను అర్థం చేసుకొని తమకు న్యాయం చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఓడిపోయామని కుంగిపోవద్దు..

-పంచాయతీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా :

-మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

సంగారెడ్డి డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. ఓడిపోయామని కుంగిపోవద్దు..వచ్చే పంచాయతీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డి లో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది ఉన్నా సంగారెడ్డిలో మాత్రం ఈ సారి గులాబీ జెండా ఎగిరింది. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థిగా కష్టపడి పని చేశారని ప్రశంసించారు.అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అయినా ఇబ్బందులు ఎదుర్కొని ఎన్నో విజయాలు సాధించామన్నారు. 2004 లో కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణపై కేసీఆర్ కి ఉన్న ప్రేమ ఇతరులకు ఉండదని పేర్కొనర్నారు. 14 ఏండ్లు కష్టపడి, పదవులు గడ్డి పోచల్లా వదిలేసి తెలంగాణ తెచుకున్నామని గుర్తు చేశారు.అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోలేదు..లేనప్పుడు కుంగిపోలేదు. బీఆర్ఎస్ అధికార పక్షంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా మనమెప్పుడు ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టింది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. వాళ్లు మనకంటే బాగా చేయాలని కోరుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం కొట్లాడుదాం.ప్రజల సమస్యలపై పోరాడే వారికే భవిష్యత్తు మనకే ఉంటుందని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అందరం కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓటమిపై సమీక్ష జరుపుదాం.

భారత ప్రభుత్వం సమగ్రత మరియు సాధికారత దిశగా అడుగులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:సమ్మిళితం మరియు సాధికారత వైపు గణనీయమైన పురోగతిని హైలైట్ చేస్తూ, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి, కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రి డా. వీరేంద్ర కుమార్ ఈరోజు శ్రీమతి వంశికా నంద్ కిషోర్‌కి ఒక కోటి ప్రత్యేక వికలాంగ గుర్తింపు (UDID) కార్డును అందించారు. మనే మరియు ఏడుగురు (7) ఇతర దివ్యాంగుల లబ్ధిదారులు. ఈ వేడుకలో కేంద్ర మంత్రి మరియు రాష్ట్ర మంత్రి (వికలాంగులు) కిమీ. ప్రతిమా భూమిక్. సమగ్రత మరియు సాధికారత వైపు గణనీయమైన పురోగతిని హైలైట్ చేస్తూ, గౌరవనీయులైన సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి, శ్రీమతి వంశిక నంద్‌కిషోర్ మానే మరియు మరో 7 మంది దివ్యాంగుల లబ్ధిదారులకు 1 కోటి ప్రత్యేక వికలాంగ గుర్తింపు (UDID) కార్డును అందించారు. గౌరవనీయులైన రాష్ట్ర మంత్రి కుమారి ప్రతిమా భూమిక్ సమక్షంలో ఈ వేడుక జరిగింది. కార్యదర్శి శ్రీ రాజేష్ అగర్వాల్ మరియు ఇతర అధికారులు కూడా అక్కడ ఉన్నారు.

2017లో ప్రారంభించబడిన, భారత ప్రభుత్వం ద్వారా జఆఎఇ ప్రాజెక్ట్ దేశంలోని ప్రతి దివ్యాంగు (వికలాంగులకు) ఒక ప్రత్యేక గుర్తింపును అందించడం, వ్యూహాత్మక సంక్షేమ ప్రణాళిక కోసం సమగ్ర డేటాబేస్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్భంగా, స్వయం ప్రతిపత్తిలో ఒక మైలురాయిని ప్రదర్శిస్తూ కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి స్వదేశీ ఐక్యూ అసెస్‌మెంట్ టెస్ట్ కిట్‌ను దేశానికి అంకితం చేశారు.

సభికులను ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ, దేశానికి విలువైన వనరుగా దివ్యాంగజనం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు సమ్మిళిత సమాజం మరియు దివ్యాంగుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ దృష్టిని పంచుకున్నారు. ఎఖి పరీక్ష యొక్క భారతీయ వెర్షన్ అభివృద్ధి పట్ల గర్వంగా వ్యక్తం చేస్తూ, "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే ప్రధాన మంత్రి దార్శనికతను ప్రతిధ్వనించారు.

ప్రభుత్వం అభివృద్ధి చేసిన సాధనాలు ఈశాన్య ప్రాంతంలోని సుదూర ప్రాంతాలకు మరియు విదేశాలకు కూడా ప్రయోజనం చేకూర్చాలని రాష్ట్ర మంత్రి (వికలాంగులు) కుమారి ప్రతిమా భూమిక్ హైలైట్ చేశారు. టెస్ట్ కిట్ యొక్క స్వదేశీ?కరణ పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేసింది, మేధో వైకల్యం రంగంలో కొత్త పరిశోధనలకు మార్గం సుగమం చేయడానికి మరియు భారతీయ పౌరులకు తక్కువ ఖర్చుతో సాధనాన్ని అందించడానికి దాని సామర్థ్యాన్ని నొక్కి చెప్పింది.

ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నాం

- ముస్లిం మైనార్టీ నాయకులకు తగిన న్యాయం చేయాలి:ఎస్.కె అబ్బాస్ బాయ్

ఖమ్మం, డిసెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె అబ్బాస్ బాయ్ మాట్లాడుతూ...ఇటీవలే జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న ముస్లిం మైనార్టీ నాయకులకు సీట్లు దక్కలేదని ఇతర పార్టీల నుంచి వచ్చిన వ్యక్తులకు పార్టీ టికెట్లు కేటాయించారని అన్నారు. పార్టీ కోసమే పనిచేసి ఎన్నో ఎదురు దెబ్బలు తట్టుకుని, కేసులు పాలై, అవమానలు భరించి ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ కు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ తరపున ఎంపీ టికెట్ కేటాయించాలని లేదా ఎమ్మెల్సీ అయినా ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిల గెలుపులో కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అధిష్టాన మాటలకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంటు(ఎంపీ)ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వాళ్లకు కాకుండా పాత వాళ్లకు అవకాశాలు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటా బాబా లాంటి వ్యక్తులకు కూడ నామినేటెడ్ పదవులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.డి మొహమ్మద్, ఎన్.ఎస్.యు.ఐ టౌన్ ప్రెసిడెంట్ పి. యశ్వంత్ వర్ధన్, మైనార్టీ నగర నాయకులు ఎండి మహబూబ్, రెండోవ డివిజన్ మైనార్టీ ప్రెసిడెంట్ ఎన్ డి ఫరీద్ లు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ కు ఏపీ హైకోర్టు నెల రోజుల పాటు జైలు శిక్ష

అమరావతి డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఓ కేసు విషయంలో కోర్టు ఆదేశాలు పాటించ లేదని ఆరోపిస్తూ గుంటూరు మున్సిపల్ కమిషనర్ కు ఏపీ హైకోర్టు నెల రోజుల పాటు జైలు శిక్ష విధించింది. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని యడవలి వారి సత్రాన్ని అక్రమంగా ఆక్రమించుకుని ఎటువంటి లీజ్ చెల్లించకుండా స్కూల్‌ను నడుపుతున్నారంటూ ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

గతంలో ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు పిటిషనర్‌కు రూ.25 లక్షలు చెల్లిం చాలని ఆదేశించింది.హైకోర్టు ఆదేశా లను మున్సిపల్ కమిషనర్ అమలు చేయడం లేదని, కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నారని పిటిషనర్ మరోసారి కోర్టు మెట్లు ఎక్కారు. పిటిషన్‌ను విచారించిన కోర్టు గుంటూరు కమిషనర్ కీర్తి చేకూరికి నెలరోజుల పాటు జైలు శిక్ష విధించింది. దీంతో పాటు రెండువేల జరిమానా చెల్లించాలని, జనవరి 2న హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

కర్నాటకలోని తుమకూరు నుండి గృహోపకరణాల దుకాణం యజమాని మరియు వీ బీ ఎస్ వై లబ్ధిదారునితో సంభాషించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర (వీ బీ ఎస్ వై) లబ్ధిదారులతో సంభాషించారు. ఈ ప్రభుత్వ ప్రధాన పథకాల ప్రయోజనాలు నిర్దేశిత లబ్ధిదారులందరికీ సమయానుకూలంగా చేరేలా చూడడం ద్వారా సంతృప్తత పొందేందుకు దేశవ్యాప్తంగా విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర చేపట్టబడుతోంది.కర్ణాటకలోని తుమకూర్‌కు చెందిన గృహోపకరణాల దుకాణ యజమాని మరియు వీ బీ ఎస్ వై లబ్ధిదారుడైన శ్రీ ముఖేష్‌తో సంభాషిస్తూ, తాను ప్రస్తుతం 3 మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యాపారాన్ని స్థాపించడానికి రూ. 4.5 లక్షల ప్రధానమంత్రి ముద్రా యోజన రుణాన్ని పొందడం గురించి ప్రధానమంత్రికి తెలియజేశారు. శ్రీ ముఖేష్ ఉద్యోగార్థుల నుండి ఉపాధి కల్పకుడిగా మారినందుకు మరియు రుణాల సౌలభ్యం గురించి అడిగి తెలుసుకున్నందుకు ప్రధాన మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

ముద్రా లోన్‌లు మరియు బ్యాంకుల ద్వారా తన అవసరానికి అనుగుణంగా సాఫీగా లోన్ ప్రాసెసింగ్ గురించి సమాచారం సోషల్ మీడియా పోస్ట్ అందుకోవడం గురించి శ్రీ ముఖేష్ ప్రధాన మంత్రికి తెలియజేశారు. బ్యాంక్ నుండి మరిన్ని పెట్టుబడులను పొందడంలో ఇది సహాయపడుతుందని, ఈ రోజు 50 శాతం డిజిటల్ లావాదేవీలతో పోలిస్తే శ్రీ ముఖేష్ పూర్తిగా యూ పీ ఐ మరియు డిజిటల్ చెల్లింపులకు మారాలని ప్రధాని మోదీ సూచించారు.

ఉద్యోగాలను మాత్రమే కాకుండా ఉపాధిని కూడా సృష్టించే భారతదేశ యువత యొక్క దృఢత్వానికి మరియు దృఢ సంకల్పానికి శ్రీ ముఖేష్ ఒక ఉదాహరణ అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. దేశంలోని యువతను ఆదుకోవడంలో ప్రభుత్వ నిబద్ధతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

వచ్చే పంచాయతీ , పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం : మాజీ మంత్రి హరీశ్ రావు



సంగారెడ్డి, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి):పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. ఓడిపోయామని కుంగిపోవద్దు..వచ్చే పంచాయతీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డిలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది ఉన్నా సంగారెడ్డిలో మాత్రం ఈ సారి గులాబీ జెండా ఎగిరింది. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థిగా కష్టపడి పని చేశారని ప్రశంసించారు.

అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అయినా ఇబ్బందులు ఎదుర్కొని ఎన్నో విజయాలు సాధించామన్నారు. 2004 లో కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణపై కేసీఆర్ కి ఉన్న ప్రేమ ఇతరులకు ఉండదని పేర్కొనర్నారు. 14 ఏండ్లు కష్టపడి, పదవులు గడ్డి పోచల్లా వదిలేసి తెలంగాణ తెచుకున్నామని గుర్తు చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోలేదు..లేనప్పుడు కుంగిపోలేదు. బీఆర్ఎస్ అధికార పక్షంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా మనమెప్పుడు ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్వన్ స్థానంలో నిలబెట్టింది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్కు అవకాశం ఇచ్చారు. వాళ్లు మనకంటే బాగా చేయాలని కోరుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం కొట్లాడుదాం.ప్రజల సమస్యలపై పోరాడే వారికే భవిష్యత్తు మనకే ఉంటుందని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అందరం కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓటమిపై సమీక్ష జరుపుదాం. తప్పొప్పులు సరి చేసుకొని ప్రజల పక్షాన నిలబడుదామన్నారు.

కాంగ్రెస్‌లో చేరడానికి బి ఆర్ ఎస్ పార్టీ నేతల రాయబారాలు

హైదరాబాద్ డిసెంబర్12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడానికి బి ఆర్ ఎస్ మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన కాంగ్రెస్ నాయకులద్వారా రాయబాబారాలు మొదలు పెట్టారు. వీటిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తుంది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తిమెజార్టీ సాధించి రాష్ట్రంలో డిసెంబర్ 7 న ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన విషయంవిదితమే. రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన దగ్గరనుండి అవినీతి అధికారులు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నకొద్దిమంది బి ఆర్ ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలలో వణుకు ప్రారంభమయింది అని చెప్ప వచ్చు .ముక్కుసూటిగావ్యవహరించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి తమ ఆస్తులకు, కాలేజీలకు రక్షణ కల్పించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుల ద్వారా రాయబారాలు నడుపుతున్నట్లు వినికిడి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం అయిన తర్వాత,కాంగ్రెస్ పార్టీ నుండి ఎలాంటి ఆహ్వానం లేకున్నా నిస్సిగ్గుగా, బి ఆర్ ఎస్ నుండి గెలిచిన కొద్ది మందిఎమ్మెల్యేలు, మంత్రులు, కాంగ్రెస్ లోకి వెళ్ళడానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులద్వారా రాయబారాలు నడుపుతూ ఎలాగైనా పార్టీలోకి తీసుకునేవిదంగా చూడాలని, కోట్లాదిరూపాయలు ఇవ్వడానికి ఆఫర్ ఇచ్చి వేడుకుంటున్నట్లు సమాచారం. మంత్రి పదవి లేకుండా పట్టుమని పది రోజులు కూడా ఉండలేని పరిస్థితిలో బి ఆర్ ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు, అధికారదాహంతో అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజల ఆస్తులను బెదిరించి కబ్జా చేసిన తమఆస్తులను రక్షించుకోవడానికి, అధికార పార్టీలోకి మారితే తమ ఆస్తులకు రక్షణ ఉంటుందని బావించడమే వారి ముఖ్యఉద్దేశంగా కనపడుతున్నది. ఒకవేళ ఇలాంటి ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే, కాంగ్రెస్ కు భవిష్యత్తులో ప్రజలప్రజాగ్రహం చవి చూడక తప్పకపోవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ కు పూర్తి మెజారిటీ ఉన్న దృష్ట్యా ఇతర పార్టీలఎమ్మెల్యేలను పార్టీలో ఇప్పటికిప్పుడు చేర్చుకుంటే అవినీతి పరులను కాపాడిన అపవాదం ముతగట్టుకోక తప్పదు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎలాంటి ఆహ్వానంలేకున్నా, గతంలో అధికార పార్టీలో దొడ్డిదారిలో సొంతయూనివర్సిటీని దక్కించుకున్న మాజీ మంత్రి ఒకరు ప్రభుత్వం నుండి అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి కాంగ్రెస్పార్టీలో చేరడానికి సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి రాజకీయ విలువలు లేని వారిని పార్టీలో చేర్చుకుంటేదశాబ్ద కాలంగా అధికారంలేకుండా, ఎన్నో త్యాగాలు చేసిన నాయకులు, కార్యకర్తలు ఆహ్వానిస్తారా లేదా అడ్డుకుంటారాఅనేది కార్యకర్తల, గ్రౌండ్ స్థాయి నాయకుల చేతిలో ఉంది. ఒకవేళ కార్యకర్తలు, నాయకులను కాదని బి ఆర్ ఎస్ అవినీతిఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే వీరిని వ్యతిరేకించేవారు ప్రత్యామ్నాయంగా బి జె పి వైపు చూసే అవకాశాలుఉన్నాయి.జి ఎచ్ ఎంసి ఎన్నికల సమయంలో బి ఆర్ ఎస్ కు సమఉజ్జిగా కార్పొరేటర్లను గెలుచుకున్న బి జె పి అనూహ్యంగా శాసనసభ ఎన్నికలలో తెలంగాణలో వెనుకబడడానికి కారణం, బి జె పి.బి ఆర్ ఎస్ ఒకటే అని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడంతో, బి ఆర్ ఎస్ కు కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయం అని విశ్వసించి ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు. బూకబ్జాదారులు అయిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే అక్రమ సంపాదనలో కాంగ్రెస్పార్టీకి బాగస్వామ్యం ఉందని అపవాదం రాగలదని తస్మాత్ జాగ్రత్త అంటూ పలువురు నేతలు, కాంగ్రెస్ అభిమానులు హెచ్చరిస్తున్నారు.ఈ నేపద్యం లో ఎల్బి నగర్ బిఆర్ఎస్ ఎంఎల్ఏ సుదీర్ రెడ్డి తాను పార్టీని మార్చేది లేదని స్పష్టం చేసారు.కాగా దాదాపుగా గతం లో కాంగ్రెస్ పార్టీ ని వీడి బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ వాదులు తిరిగి తమ స్వంత గూటికి చేరాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్..

నిజామాబాద్, డిసెంబర్ 12: కాంగ్రెస్ పార్టీ అంటే అవినీతి పార్టీ, భూమి నుండి ఆకాశం వరకూ అన్నిచోట్లా అవినీతికి పాల్పడిన ఏకైక పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీ అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ న్యాలంరాజు అన్నారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్పొరేటర్ న్యాలంరాజు ఆధ్వర్యంలో నగరంలోని ధర్నా చౌక్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నల్ల జెండాలు పట్టుకొని నిరసన తెలిపి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా న్యాలం రాజు మాట్లాడుతూ.. అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. జార్ఖండ్ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహూ ఇంటిపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు దాడులు చేయగా.. లభ్యమైన రూ.350 కోట్ల నల్లధనం ఏమిటని? అవినీతిపరులను కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా అక్రమ సంపదతో గెలవడం కోసం కాంగ్రెస్ పార్టీ ధీరజ్ సాహూ దగ్గర నోట్లగుట్టలను కూడబెడుతుందనీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చోట అవినీతి మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఓ ఎంపీ ఇంట్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడటం, ఇండియా కూటమి ఈ అవినీతిపై మౌనంగా ఉందన్నారు.

కాంగ్రెస్ ఎంపీలకు అవినీతిలో ప్రమేయం ఉండటం ఇది తొలిసారి కాదు.. స్కామ్ ఉన్న చోట కాంగ్రెస్ పార్టీ నాయకులే ఉంటారన్నారు. భారత్ జోడో యాత్ర కోసం ధీరజ్ సాహూ డబ్బులు ఇవ్వడం వీరిద్దరు కలిసి చేసిన యాత్ర భారత్ జోడో యాత్ర కాదు దొంగల యాత్ర అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేకమంది మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ సీఎంలు, ఇప్పుడున్న ఎంపీలు, ఆఖరుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కూడా అవినీతి కేసులున్నాయన్నారు. అవినీతిపరులను కఠినంగా శిక్షించాలన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, శివ ప్రసాద్, దొంతుల రవి, ఇప్పాకయల కిషోర్, కుమార్, సందీప్, బుస్సాపూర్ శంకర్. మాస్టార్ శంకర్, గడ్డం రాజు, పుట్ట వీరేందర్, చిరంజీవి, సాయి పవర్, పంచారెడ్డి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి

మహబూబాబాద్, డిసెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు, మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి లను నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తితో పాటు వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ యూత్ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా యొక్క గెలుపునకు సహకరించిన హ్యూమన్ రైట్స్ సభ్యులకు, యువజన సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మీయొక్క సేవలు మరువలేమని, ఇలాగే కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, ఎల్లయ్య, చట్టు యాకన్న, వల్లపు సంతోష్, తెలంగాణ యూత్ అధ్యక్షులు కిరణ్ చారి, సభ్యులు ఉమ్మనబోయిన సంపత్, మద్దెల స్వామి, వెల్మ బీరన్న, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు బొల్లు స్వామి చరణ్, సభ్యులు బొల్లు అరుణ్ కుమార్, కొంతం స్వామి, బొల్లు మధు, జోష్, పల్లి,పరశురాములు, ప్రశాంత్ జనార్ధన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో బాలికలపై పెరుగుతున్న అత్యాచార ఘటనలు

-పార్లమెంటు సాక్షిగా వెల్లడించిన కేంద్రం

న్యూ ఢిల్లీ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీలో బాలికలపై అత్యాచార ఘటనలు పెరుగుతున్నాయని పార్లమెంటు సాక్షిగా కేంద్రం వెల్లడించింది. 18 ఏళ్లలోపు బాలికలపై పెద్ద సంఖ్యలో అత్యాచార ఘటనలు నమోదవుతున్నాయని తెలిపింది. గత కొన్నేళ్లుగా పెద్ద సంఖ్యలో 18 ఏళ్ల లోపు బాలికలపై అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. దేశంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు నేరాలు గురించి వైసీపీ ఎంపీలు అడగడంతో కేంద్రం ఈ వివరాలు వెల్లడించింది. దేశంలోనే 18 ఏళ్లలోపు బాలికలపై అత్యాచార కేసుల్లో రెండో స్థానంలో ఏపీ ఉంది. ఇతర రాష్ట్రాలతో కన్నా ఏపీలో అత్యధిక కేసులు నమోదే కాకుండా ప్రతి సంవత్సరం ఘటనలు, కేసులు పెరుగుతున్నాయి.

2020లో 18 ఏళ్ల ఉన్న బాలికలపై అత్యాచార కేసులు 577 నమోదు కాగా 2021 లో 614 కేసులు నమోదయ్యాయి. మరోవైపు ఏపీలో భారీగా మాదకద్రవ్యాలు గంజాయి వినియోగం పెరిగిపోతోంది. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో ఎక్కువ వినియోగం తో పాటు ప్రతి సంవత్సరం మాదకద్రవ్యాలు వినియోగం ప్రత్యేకించి గంజాయి వినియోగం పెరుగుతుంది

అవనిగడ్డలో కదంతొక్కిన డీఎస్సీ అభ్యర్థులు..

అమరావతి, డిసెంబర్ 12:: కృష్ణాజిల్లా అవనిగడ్డలో నిరుద్యోగుల డీఎస్సీ అభ్యర్థులు కదం తొక్కారు. వేలాదిగా ఒక్కసారిగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా.. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే మెగా డీఎస్సీ ప్రకటిస్తానని హామీ ఇచ్చి, నేటికీ నాలుగున్నర సంవత్సరాలు దాటుతున్నప్పటికీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదని నిరసన వ్యక్తం చేశారు.

తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఏ విధంగా నిరుద్యోగులు గుణపాఠం చెప్పారో, 2024 ఎన్నికల్లో కూడా ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అదే రీతిలో గుణపాఠం గట్టిగా చెబుతామని, ఉపాధ్యాయులను అత్యంత హీనంగా చూస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని, ఉపాధ్యాయులు ఉంటేనే బావి భవిష్యత్ తరాలకు బాసట కల్పిస్తారని, కానీ అటువంటి ఉపాధ్యాయులతో పాటు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి సరైన గుణపాఠం చెబుతామని నిరుద్యోగులు తెలిపారు.

నిరుద్యోగులకు మద్దతుగా మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, ఉత్తరాంధ్ర పట్టభద్ర శాసనమండలి సభ్యులు చిరంజీవ రావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, అవనిగడ్డ, కోడూరు టీడీపీ మండల అధ్యక్షులు యానం చిట్టిబాబు, బండే శ్రీనివాసరావు, మాచవరపు ఆదినారాయణ, కృష్ణా జిల్లా మాల మహానాడు దోవ గోవర్ధన్, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, లుక్క పిచ్చియ్యతో పాటు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొనగా, వీరితో పాటు జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

తెలంగాణకు పట్టిన అవినీతి తెగులును కాంగ్రెస్ పాలన వదిలిస్తుందా?

- తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారగోని ప్రవీణ్ కుమార్.

సంగారెడ్డి డిసెంబర్ 12(నేటి నిజం ప్రతినిధి)అమర వీరులు సాధించిన తెలంగాణ దొరల చేతిలో చితికి పోయింది, భూ దొంగల సమూహం అధికారాన్ని చెలాహించిందని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారగోని ప్రవీణ్ కుమార్ అన్నారు.

ఎం ఆర్ ఓ ల నుండి కలక్టర్ ల వరకు వందల కోట్లు సంపాదించారు,కార్పొరేటర్ ల నుండి మంత్రుల వరకు 10 కోట్ల నుండి వందల,వేల కోట్లు సంపాదించారు అన్నది కాధన లేని నిజమని, ధరణి భూమి ఉన్న వాన్ని లేని వాడిని చేసింది భూమి లేని వాన్ని ఉన్న వాన్ని చేసిందన్నారు .ప్రభుత్వ భూమిని ప్రవేట్ భూమిని చేసింది ప్రవేట్ భూమిని ప్రభుత్వ భూమిని చేసిందని , కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి సమస్యలను త్వరగా పరిష్కరించి భూములను మింగిన సర్వాల నుండి మళ్ళీ భూమిని కక్కించాలని , ప్రస్తుత భూ సమస్యలకు ఒక విధంగా కారణమైన ధరణి పోర్టల్ సాఫ్ట్ వేర్ నిర్వహిస్తున్న విదేశీ సంస్థ కు కాంట్రాక్ట్ రద్దు చేసి కేంద్ర ప్రభుత్వ ఐటీ సంస్థ అయిన ఎన్ ఐ సి కు ఇచ్చి,ధరణి పోర్టల్ లో ఉన్న లోపాలను సరి దిద్దాలని, ధరణీ వలన తమ భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరగెలా చూడాలని, లేఅవుట్లు అయిన భూమికి కూడా పాస్ ఖుక్కులు ఇచ్చి రైతు బంధు కూడా ఇస్తున్నారు వాటిని గుర్తించి రద్దు చేయాలని ,కౌలు రైతులను ఆదుకుని ,అసైన్డ్ భూములు అమ్ముకునే హక్కులు ఇవ్వాలని కోరారు.

గ్రామ పంచాయితీ లేఅవుట్ల లో రిజిస్ట్రేషన్ చేయకుండా ఆపిన ప్లాట్ల ను సత్వరమే రిజిస్ట్రేషన్ చేయాలి

గత ప్రభుత్వం మెమో నెనీ.ఉ 2/257/2019 ద్వారా గ్రామపంచాయితీ లేఅవుట్ల లో పస్ట్ డాక్ మెంట్ కానీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ నిలిపివేయడం జరిగింది,దీనిపై కొందరు లేఅవుట్ డెలపర్స్ గౌరవ హైకోర్టును ఆశ్రయించగా 257 సర్క్యులర్ రిజిస్ట్రేషన్ చట్టానికి విరుద్ధమని గౌరవ హైకోర్టు రద్దు చేసి రిజిస్ట్రేషన్ చేయాలని రిజిస్ట్రేషన్ శాఖను ఆదేశించింది, కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థలకు కొమ్ము కాసిన గత ప్రభుత్వం హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టు ను ఆశ్రయించి స్టే ఆర్డర్ తెచ్చుకుంది దీని వలన కేవలం హెచ్ ఎం డి ఎ పరిధి లోనే సుమారు రెండు లక్షల ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఆగిపోయిందని, డెవలపర్స్ మరియు డబ్బు చెల్లించిన కొనుగోలు దారులు ఆనాటి నుండి ఆందోళన చెందుతూనే ఉన్నారన్నారు.

కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీం కోర్టు లో వేసిన ఎస్ ఎల్ పి నెనీ.. 19695/202/ను ఉప సహరించు కోవాలని కోరారు.

గత ప్రభుత్వం లో జరిగిన అన్ని స్కీమ్స్ పైన విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలి..!

మాజీ సి ఎన్ సోమేష్ కుమార్,అరవింద్ కుమార్, అమెయ్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి, రంజిత్ కుమార్ (పల్లనామ ప్యాలెస్ లో బిడ్డ పెళ్లికి ఒక్కరికి 12 వేల రూపాయల భోజనం పెట్టించారు రంజిత్ కుమార్) తో సహా ఇతర ఐఏఎస్ ఐ పి యస్ లపై ఉన్న కోర్టు ధిక్కరణ కేసుల పై అవినీతి పై తక్షణమే విచారణ జరపాలని, గంతం లో వెలుగు పేపర్ మాజి సి ఎస్ సోమేష్ కుమార్ పై ఉన్న 400 కోర్టు ధిక్కరణ కేసుల ను ఆధారాలతో బయట పెట్టడం జరిగింది కానీ చర్య తీసుకో లేదని, నిజాయితీ పరులైన అధికారుల పేర్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రిటైర్ అయిన ఐఏఎస్, ఐ పి యస్ లు , ఇంజనీర్లు ఇతర అధికారులు జి ఎచ్ ఎం సి లో ఎచ్ ఎం డి ఎ లో ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో వివిధ పోస్ట్ లలో ఉన్నారు వారిని తొలగించాలని కోరారు.

చాలా మంది కలెక్టర్ లు ధరణీ రావడం తో కోట్ల రూపాయలు సంపాదించడమే కాక రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థలలో భాగస్వాములుగా ఉన్నారన్నారు.

వీరందరికీ బయం భక్తి ప్రజల మీద న్యాయస్థానాల మీద గౌరవం లేదు, కేవలం రాజకీయ నాయకుల పనులు సక్కబెట్టడానికి మాత్రమే పని చేశారు సామాన్య ప్రజలను పట్టించుకో లేదన్నారు.

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కు తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ఎప్పటికప్పుడు ధరణీ సమస్యలు,కౌలు రైతు సమస్యలు,రైతు బంధు సమస్యలు వివిధ జీఓ లలో ఉన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకు పోయినా పట్టించు కోలేదని నిరాశ వ్యక్తం చేశారు జీ ఓ.59 లో తమ పార్టీ వారికి నచ్చిన వారికి అతి తక్కువ ధరకు భూమిని రెగ్ల రైజ్ చేశారు వారిలో వల్లా రాజేశ్వర్ రెడ్డి, కేశవరావు, పువ్వాడ అజయ్ కుమార్ లాంటి వారి పేర్లు వినిపించాయి పేద మధ్యతరగతి ప్రజలకు ప్రస్తుత మార్కెట్ విలువ కన్నా ఎక్కువ ధర తో డిమాండ్ నోటీస్ లు పంపగా చాలా మంది రెగ్ల రైజ్ చేసుకో లేక పోయారు, ఇప్పుడు అధికారం కూలిపోవడానికి ఆ సమస్యలే కారణం అయ్యాయి, మాజి సి ఎస్ మొదలు కోని చాలా మంది కలెక్టర్ లు అక్రమ సంపాదన చేశారు,మంత్రులు ఎమ్మెల్యేలు అందరు అక్రమ సంపాదన చేసిన వారే అందరి పై విచారణ జరపి, వారి పైన తగిన చర్యలు తీసుకోకుంటే ఇప్పుడున్న వారు కూడా అక్రమ సంపాదన కు తెగబడే అవకాశం ఉందంటూ ప్రస్తుత ముఖ్య మంత్రి గా రేవంత్ రెడ్డి గారి నిర్ణయాలు ఇచ్చిన మాట నిల పెట్టుకునేలా ఉన్నాయని ధరణి లో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నామన్నా

2024 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సెలవులు

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: 2024 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సెలవుల జాబితాను ప్రకటించింది. 2024 ఏడాదిలో సాధారణ సెలవులు 27, ఐచ్ఛిక సెలవులు 25 ఉండనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.జనవరి 15న సంక్రాంతి సెలవు, మార్చి 8న మహా శివరాత్రి, మార్చి 25న హోలి, ఏప్రిల్ 9న ఉగాది, ఏప్రిల్ 17న శ్రీరామనవమి, జూన్ 17న బక్రీద్, సెప్టెంబర్ 7న వినాయక చవితి, అక్టోబర్ 10న దసరా, అక్టోబర్ 31న దీపావళికి సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తీర్పు ఆధారంగా చర్యలు తీసుకుంటాం.. విద్యుత్ బకాయిల అంశంపై కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య విద్యుత్ పంపిణీ సంస్థల బకాయిల వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగులో ఉందని, కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ఆ మేరకు చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాజ్యసభలో వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్.కే. సింగ్ సమాధానమిస్తూ ఈ విషయం వెల్లడించారు. విద్యుత్ బకాయిల చెల్లింపుపై తెలంగాణకు ఆ రాష్ట్ర హైకోర్టులో అనుకూలంగా వెలువడిన తీర్పును సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసిందని మంత్రి గుర్తుచేశారు.

రాష్ట్ర విభజన అనంతరం 2014 జూన్ 2 నుంచి 2017 జూన్ 10 వరకు ఆంధ్రప్రదేశ్ జెన్‌కో ద్వారా తెలంగాణ డిస్కంలకు విద్యుత్ సరఫరా చేసింది. ఈ మేరకు తెలంగాణ చెల్లించాల్సిన రూ. 6,756.92 కోట్ల బకాయిలను 30 రోజుల్లోగా చెల్లించాలని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 92 లోబడి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ మంత్రిత్వ శాఖ 2022 ఆగస్టు 29న ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.

ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన రూ. 3,441.78 కోట్ల అసలుతోపాటు రూ. 3,315.14 కోట్లు లేట్ పేమెంట్ సర్‌చార్జీలు రూపంలో చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశించినట్లు మంత్రి వివరించారు. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ 2022 ఆగస్టు 29న ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలపై జారీ చేసిన ఆదేశాలను కొట్టేస్తూ హైకోర్టు 2023 అక్టోబర్ 19న తీర్పు వెలువరించిందని మంత్రి పేర్కొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారు : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యపేట, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి): కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దేశంలోనే నంబర్వన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్ నాయకత్వం లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని నూర్యాపేట(రాబీతీ ఎజీజూ పబి) ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జోగులాంబ నుంచి ఆలంపూర్ వరకు అందరూ బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలనప్పటికీ సూర్యాపేట మాత్రం బొడ్రాయిలా నిలిచి గెలిచిందని, వచ్చే ఎన్నికల వరకు ఒక్కటి లేకుండా అన్ని గెలుస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జరిగిన లోటుపాట్లను ఆలోచన చేసుకావాలని అవి మరలా పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

ప్రజలు మనకు ప్రతిపక్ష బాధ్యతను ఇచ్చారని ప్రజల ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొని ముందుకు పోవాలన్నారు.

అధికారం ఉన్న లేకున్నా అనుగమనిగి ఉండ

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మైనార్టీ గురుకుల విద్యార్థుల ఎంపిక

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న రోమాల శ్యాం కుమార్, దయ్యాల నివేద్ లు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీ దేవత ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ అనుమల్ల రాజేష్, పీఈటి అక్కినపల్లి దేవయ్యలు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆకునూరులో జరిగిన టోర్నమెంట్ సెలక్షన్ లో అత్యంత ప్రతిభ కనపరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 13 ,14, 15 తేదీలలో మహాబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర బృందం విద్యార్థులను అభినందించారు.

ఎలక్షన్ కమిషనర్స్ బిల్లులో కీలక మార్పులు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ డిసెంబర్ 12 ();: చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి సంబంధించిన వివాదాస్పద బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం కీలకమైన మార్పులు చేసింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర కేబినెట్ మంత్రికి చోటివ్వడాన్ని విపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం కొన్ని సవరణలు చేసింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల ఎంపిక కమిటీలో ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, ప్రతిపక్ష నేత ఉండాలంటూ ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీనికి అనుగుణంగా మార్పులు చేసింది.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 12: ఉప్పల్ నియోజకవర్గంలో తన గెలుపునకు విశేషంగా కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

ఇటీల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేను చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు . కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ముఖ్యంగా కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

బీఆర్ఎన్ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, బీఆర్ఎన్ నాయకులు, వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను కలిసిన ఎంఐఎం నాయకులు

కరీంనగర్, డిసెంబర్ 12 (నేటి నిజం ప్రతినిధి): కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి వరుసగా నాలుగవసారి గెలిచి, రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కార్పొరే టర్లు, నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మీ సేవ కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు పూల బొకే అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగర్ నగర అభివృద్ధికి అందరం కలిసికట్టుగా భాగస్వాములు అవుదామని, నగరం లో వివిధ డివిజన్లలో, పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. కరీంనగర్లో గత 14 సంవత్సరాల నుండి నిరాటంక ంగా కొనసాగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆకర్షితులై గంగుల కమలాకర్ ను నాలుగవసారి ఎమ్మెల్యేగా గెలిపిం చుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధి నినాదానికి, నగరం లో ఎక్కువ సంఖ్యలో ప్రజలు సైతం జతకలిసి గంగుల కమలాకర్ గెలిపించు కున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రెటరీ ఆతిఫ్ ఆతిన, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఫిరోజ్ అఖీల్, కార్పొరేటర్ షర్ఫుద్దీన్, నాయకులు అలిబాబా, అజర్, ఖాలీద్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థులకు కొత్త పాఠ్య ప్రణాళిక.. రాజ్యసభలో వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:ఆంధ్రప్రభ: వైద్య విద్యార్థుల కోసం నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) కొత్త బోధన ప్రణాళికకు సంబంధించిన మార్గదర్శకాలను ఈ ఏడాది ఆగస్టు 1న జారీ చేసినట్టు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు.రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా సమాధానమిస్తూ.. కొత్త బోధన ప్రణాళిక కింద వృత్తిపరంగా మొదటి సంవత్సరంలో "కుటుంబ దత్తత కార్యక్రమం-లక్ష్యాలు అందుకోవడం" అనే పాఠ్యాంశంలో భాగంగా విద్యార్థులు ఆయా ప్రాంతాలకు సంబంధించిన గ్రామీణ స్థితిగతులను అర్థం చేసుకోవాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ పేరిట రూపొందించిన ఈ కొత్త బోధనా ప్రణాళికకు సంబంధించిన మార్గదర్శకాలు జాతీయ మెడికల్ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి పేర్కొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): ఆది యువసేన నాయకుడు దో0తుల మణికంఠ నిరుపేద కుటుంబాలకు మంగళవారం ఆర్థికసాయం అందించారు. వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో చిన్నప్పుడే తండ్రిని కోల్పోయిన చిన్నారి శరణ్య 5000 రూపాయలు, వేములవాడ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబం భూదేవి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. గొప్ప మనసుతో సాయం చేసినటువంటి దో0తుల మణికంఠను వలువురు అభినందించారు. మణికంఠ హైదరాబాదులో స్థిరపడ్డప్పటికీ వేములవాడలో ఉన్నటువంటి వాళ్ళ మిత్రులు వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ రాము గౌడ్ ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు.

45 కోట్లు చెల్లించాలంటూ ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీస్

హైదరాబాద్, డిసెంబర్ 12:ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి మరో షాక్ తగిలింది. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తీసుకున్న రూ. 20 కోట్ల రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాలని జీవన్ రెడ్డికి అధికారులు నోటీసులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఉన్న ఆయన ఇంటికి అధికారులు నోటీసులు అంటించారు. ఆయన ఈ రుణాన్ని 2017లో తన భార్య రజితా రెడ్డి పేరుమీద తీసుకున్నారు. అప్పుడు తీసుకున్న 20 కోట్ల అప్పు వడ్డీతో కలిసి 45 కోట్లు అయింది..రుణ చెల్లింపులపైఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా ఇప్పటి వరకు చెల్లించలేదని అధికా రులు పేర్కొన్నారు. దీంతో మరోసారి నోటీస్ జారీ చేసిన అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టేందకు సిద్ధమవుతన్నారు..కాగా, నియోజకవర్గంలో ఉన్న జీవన్ రెడ్డి షాపింగ్ మాల్ కు గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడతో ఆ శాఖ నోటీసులు జారీ చేసింది.. జరిమానాతో సహా మొత్తం ఏడు కోట్లు చెల్లించాలని ఆ నోటీసులో పేర్కొంది..

'తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్' పుస్తకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, డిసెంబర్ 12: రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

అలాగే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మతో పాటు ఆశాఖ ఉన్నతాధికారులు మంత్రిని కలసి అభినందనలు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ రూపొందించిన 'తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్' అనే పుస్తకాన్ని మంత్రి బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, తదితరులు పాల్గొన్నారు.

రాజన్నకు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. ముందుగా స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకొని, స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సీరిగిరి శ్రీరాములు లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, గోలి శ్రీనివాస్, పట్టణ సీఐ కరుణాకర్ ఉన్నారు.

ఈ నెల 17వ తేదీన జరగాల్సిన జెన్‌కో రాత పరీక్షలు వాయిదా

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఈ నెల 17వ తేదీన జరగాల్సిన జెన్‌కో రాత పరీక్షలు వాయిదా పడ్డాయి. అదే రోజు ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నందున జెన్‌కో పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు జెన్‌కో ప్రకటించింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలంగాణ జెన్‌కో తెలిపింది.తెలంగాణ జెన్‌కోలో 339 అసిస్టెంట్ ఇంజినీర్, 60 కెమిస్ట్ పోస్టుల భర్తీకి అక్టోబరు 5న నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి అక్టోబరు 7 నుంచి నవంబరు 10 వరకు దరఖాస్తులు స్వీకరించారు. నవంబరు 14, 15 తేదీల్లో దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించారు. డిసెంబర్ 17న పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. కానీ వాయిదా పడింది. రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్వహణతో పాటు ఇప్పటికే ఉన్న పాత విద్యుత్ కేంద్రాల అవసరాల కోసం ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.

సైంధవ్ ప్రమోషన్స్.. కాలేజీలో క్రికెట్ ఆడిన వెంకటేశ్

హైదరాబాద్, డిసెంబర్ 12: టాలీవుడ్ హీరో వెంకటేశ్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం సైంధవ్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ చిత్రానికి హిట్ ఫేం శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. వెంకటేశ్ 75వ సినిమాగా తెరకెక్కుతున్న సైంధవ్ 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషనల్ యాక్టివిటీస్‌లో ఫుల్ బిజీగా ఉంది వెంకీ టీం.

సైంధవ్ సెకండ్ సింగిల్ లాంఛ్ ఈవెంట్‌లో భాగంగా విజయవాడ, గుంటూరు పట్టణాల్లో సందడి చేసింది టీం. ఎఎమ అనీశ్రీశ్రీవణవ, ఐఐజ జనితిలవతీబతిబిఎ విద్యార్థుల మధ్య సరదా సరదాగా సాంగ్‌ను లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా ఎఎమ టీంతో కలిసి క్రికెట్ ఆడింది వెంకటేశ్ అండ్ శైలేష్ కొలను టీం. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మేకర్స్ ఇటీవలే లాంఛ్ చేసిన సైంధవ్ ఫస్ట్ సింగిల్ చిటీనీనిణజబజీణవ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్ మిషన్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ప్రజలకు మెరుగైన పాలన అందిస్తాం : మంత్రి జూపల్లి కృష్ణారావు

జోగుళాంబ గద్వాల, డిసెంబర్ 12 : ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని, అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. జోగుళాంబ గద్వాల ఐడీవోసీ కార్యాలయ సమావేశ హాల్‌లో మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో మూడు రైస్ మిల్లుల కు చెందిన యజమానులు ప్రభుత్వం నుంచి వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వకుండా సుమారు రూ.100 కోట్ల అవినీతికి పాల్పడ్డారన్న ప్రచారం జరుగుతుందని.. వారిపై ఇప్పటివరకు పీడీ యాక్ట్ కేసులు ఎందుకు నమోదు చేయలేదని అధికారులను ప్రశ్నించారు.

రైస్ మిల్లర్లకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఇచ్చారు.. వారు ఎంత బియ్యం ప్రభుత్వానికి తిరిగి ఇచ్చారో చెప్పాలన్నారు. ఇందుకుగానూ సంబంధిత శాఖ అధికారి నుంచి సరైన సమాచారం లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు, పురోగతి, జూరాల, నెట్టెంపాడ్, ర్యాలంపాడ్, ఆర్డీఎస్, తుమ్మిళ్ల లిఫ్ట్‌లపై ఆరా తీశారు. ప్రాజెక్టు పనులు ఎంతవరకు పూర్తయ్యాయో నివేదిక అందజేయాలని ఆదేశించారు.

ఆబ్కారీశాఖలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. అక్రమ మద్యం, గుడుంబా విక్రయించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను తప్పక నెర వేరుస్తా : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ డిసెంబర్ 12: ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరికి అందుబాటులో ఉంటూ ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తానని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో హౌసింగ్ ఈఈ వెంకట్‌దాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, రేణుకా నగర్‌కు చెందిన కమిటీ ప్రతినిధులు, అలాగే వెస్ట్ మారేడ్‌పల్లిలోని బ్రహ్మకుమారీలు, బన్సీలాల్‌పేట్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కాగా, ఈ నెల 30న గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే 10 స్టేట్ మీట్‌కు హాజరు కావాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు నిర్వహకులు ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ లైఫ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రభుకుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్‌పి భగవాన్, రత్నకుమార్, లక్ష్మి ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
మరియు పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో
జి. ఉమామహేశ్వర్ కథల సంపుటి
నెమలీకలు-నెమరువేతలు

పరిచయ సభ

అధ్యక్షులు
డా. ఏనుగు నరసింహారెడ్డి
ముఖ్య అతిథి
సమ్మెట ఉమాదేవి
విశిష్ట అతిథి
మామిడి హరికృష్ణ
గౌరవ అతిథి
సుధాకర్ నీల్
ఆత్మీయ అతిథులు
కోడూరి విజయ్‌కుమార్
గుడిపాటి

వేదిక: రవీంద్రభారతి మినీహాలు, హైదరాబాద్
తేదీ: ఆదివారం, 17 డిసెంబర్ 2023
ఉదయం 10.30 గంటలకు
అందరూ ఆహ్వానితులే

కొత్త శీర్షిక
ఈ వారం కొత్త కథ

త్వరలో నేటి నిజం దిన పత్రికలో
'ఈ వారం కొత్త కథ' శీర్షిక
ప్రారంభిస్తున్నాము.

మీ కథలు యూని కోడ్ ఫాంటులో గాని,
డిటిపి చేసి ఓపెన్, ఫైలుతో పాటు
పిడిఎఫ్ ఫైల్ గాని పంపండి.

ప్రచురించిన కథకు విశాల సాహితి
300 రూపాయలు పారితోషికం.
బహుమతిగా అందజేస్తుంది.

ఈ శీర్షిక నిర్వహించుటకు
సుప్రసిద్ధ సీనియర్ రచయిత
బి. ఎస్.రాములుగారు అంగీకరించారు.
-సంపాదకులు

'నేటినిజం' దినపత్రిక, మాతృశ్రీ నిలయం
ఎస్.ఆర్.టి. 169, జవహర్‌నగర్, హైదరాబాద్-500 020

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.